వా సు దే వా వా రి
ఫైరో — ద్రాక్ష
సరాలబలహీనత గల వారికి దివ్యౌషధము
రక్తాన్ని శుభ్రపరచును
వాసుదేవ ఆయుర్వేద ఫార్మశీ
సుల్తాన్ బజార్ — హైద్రాబాదు [ద.]
శాస్త్రీయ ఆయుర్వేదపు మందులను
భారీమెత్తున తయారుచేసే సంస్థ]

నెం ని 45 19-11-50 ఏడవ పత్రిక 0—1—4

గోలకొండ పత్రిక

తెలంగాణము నుండి వెలువడు ఏకైక జాతీయ దిన పత్రిక

101122

REGD. TRADE MARK PATIL BROS HYDERABAD
బుష్‌కోట్లు బుష్‌షర్టు
నెక్కర్సు, ప్యాంట్సు
తమ అందము
చౌకలో తామేసాటి
పాటిల్ బ్రదర్స్
రెడిమేడ్ క్లాత్‌స్టోర్సు
(Vijay) సుల్తాన్‌బజార్ హైద్రాబాదు ద.

సంపుటము 3 | హైద్రాబాదు, దక్కన్ హి. శ. ౧౮౭౨ విక్రమనామ సం॥ కార్తిక శు ౧౦ (19-11-50) ఆదివారము | సంచిక 322

'చరిత్రలో సాటిలేని ప్రజాసమరం'

నేపాల్ కాంగ్రెస్ విజయాలపై అశోకమెహతా అభిప్రాయం

రక్షాల్, నవంబరు 18

ప్రభుత్వ సేనలను తరిమికొట్టడంలో నేపాల్ కాంగ్రెస్ సైన్యాలు అపరిమితమైన శక్తిని చూపుతున్నై, ప్రభుత్వ సేనలను పర్వానిపూర్‌కు 5 మైళ్ళు ఉత్తరంగా ఉన్న జిట్‌పూరు దిశగా తోసివేసినట్లూ, ఉదయపిర్ గార్‌హీన్ కోటను స్వాధీన పరచుకున్నట్లూ యీనాడు వార్తలు చేరినై.

వీర్‌గంజ్ నుంచి తరలిపోయేవారు తమతో వెండి బంగారాలనూ, ధనాన్నీ తీసుకుపోవాలని తెలుపుతూ తమ కట్టుదిట్టాలను కాంగ్రెస్ సైన్యాలు చేసినై.

ఇండియా సరిహద్దుకు 4 మైళ్ళ దూరంలో, వీర్‌గంజికి పశ్చిమంగా 8 మైళ్ళదూరంలో ఉన్న పాఖారి పూలో ఒక బహిరంగ సభ జరుపబడి అసాధారణ ఆత్మవిశ్వాసం పరిపాలకుడుగా శ్రీ మోహన్ సంషేర్ జంగ్ బహదూర్ రానా యొక్కజోడ్డట్లు తెలుస్తోంది. ఆ సమావేశంలో నేపాలీ కాంగ్రెస్ వర్కింగ్ నాయకుడు శ్రీ మేఘరాజ్ ఉపాధ్యాయ ప్రసంగించాడు.

నేపాలీ కాంగ్రెస్‌దళాలు ఉత్తరదిశగా అంతకంతకు చొచ్చుకుపోతున్నై అనీ, పర్వానీపూర్‌కు రెండు మైళ్ళ దూరంలో ఒకదళం ఉందనీ తెలుస్తోంది. నేపాలీ ప్రభుత్వ సేనలను వత్రిబంధంలో బిగిస్తున్నట్లుకూడా యీ సందర్భంలో తెలుస్తోంది.

నేపాల్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ విశ్వేశ్వరీ లాయిరాలా, వీరగంజ్ పరిసరాలకు శ్రీ తేజ్ బహదూర్ ఖనిన్ పాలుంత్రం పర్వానిపూర్‌కు వెళ్ళి ఆక్రాంతాన్నంతనీ వ్యవస్థీకించి, పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నట్లు యు.పి.ఐ విలేఖరికి తెలియపరిచారు. అతుకోవంతగా కాంగ్రెస్ సేనలతో చేరటానికి ప్రజ తండోపతండాలుగా వస్తున్నారనీ, డాక్టర్లు, నర్సులు అప్పుడే వీర్‌గంజ్‌లో ఒక వైద్యాలయాన్ని నెలకొల్పారనీ శ్రీ లాయిరాలా తెలుపుతున్నారు.

ప్రస్తుతం నేపాలీ కాంగ్రెస్ సేనలపై అధిపత్యాన్ని నేపాల్ రాజుకు దూరబంధువైన యువరాజు విక్రమషాహ్ వహిస్తున్నారు.

నేపాలు తిరుగుబాటు భారతీయుల సానుభూతిని పొందిందనీ, నేటి చరిత్రలో కనీవినీ యెరుగనంతటి ధైర్య సాహసాలను అసాధ్యాలు చూపుతున్నాయనీ యీ సందర్భంలో ప్రముఖ సోషలిస్టు నాయకుడు అశోకమెహతా కలకత్తానుంచి నేడొక ప్రకటన చేశారు.

"రాణావంశంలో యోగ్యుడ్ని సమర్థించటం నేపాల్ రాజుకు తగదు" అని నేపాలీ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కిసోర్ రెండో నేడొక ప్రకటన చేశారు.

"రాణావంశంలో యోగ్యుడ్ని సమర్థించటం నేపాల్ రాజుకు తగదు" అని నేపాలీ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కిసోర్ రెండో ప్రకటన చేశారు.

అయన యింకా యిలా అన్నారు.

"నేపాల్ రాజు యీసమయంలో బహిరంగంగా ప్రజా సైన్యాన్ని సమర్థించటం సమంజసం. భాట్గుండు పతనం కాగానే తన పదవిని తమలంకుటాపడకూడా అయన వెంటనే త్యజించాలి.?

'రాణావంశంతో భేదాభిప్రాయం గల ఆ వంశజులే యీనాడు కొందరు ప్రజా సైన్యాన్ని నడుపుతున్నారు. వారు తమ స్వార్థంకోసం ప్రజను దోచెయ్యాలని చూస్తున్న పక్షంలో ప్రభుత్వమదుగుజ్జారని చెప్పాల్సివస్తుంది. ప్రజాసాయుధులకు అధికారాన్ని హస్తగతం చేసి వారు వెనుకకు తొలగడంకూడా యీ సందర్భంలో మంచిపనే"

మద్రాసు ప్రభుత్వ ఉద్యోగులకు కరువుభృతి పెంపకం

మద్రాసు ఎసెంబ్లీలో గోపాలరెడ్డిగారి వివరణ

మద్రాసు నవంబరు 17

మద్రాసు రాష్ట్రంలోని గజెటెడ్ ఉద్యోగులకు కరువు భృతి పెంచడం విషయమై మద్రాసు ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదని యీనాటి ఎసెంబ్లీలో మద్రాసు ఆర్థిక శాఖా మంత్రి శ్రీ వి. గోపాలరెడ్డిగారు ఒక ప్రకటన జారీచేశారు.

కరువుభృతి పెంపకం పంగతికి యీకర అనేక విషయాలకు సంబంధం ఉన్నందున ప్రభుత్వ నిర్ణయం ఎన్నడు వెలువడేదీ తెలుపుట కష్టమనికూడా అయన తెలిపారు. ఇప్పుడు ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి మీద ఆధారపడి ఉండగలదని అయన అభిప్రాయపడ్డారు.

దుండగులపై వ్యతిరేక చర్యలు

హైదరాబాదు:- నవంబరు 18

అక్టోబరు 20వ తారీఖున ఉదయం తురకపల్లి యాదవరావు మధ్యన పర్వాల్ ప్రాంతంలో నుండాలకు పోలీసులమధ్య జరిగిన సంఘర్షణలో చనిపోయిన దుర్గా చంద్రయ్య అనబడే ఒక దుండాను అక్కడవదలి దుండగులు పారిపోయినారు. ఈ చంద్రయ్య అక్టోబరు 3 వతారీఖున కొత్తూరు మాలీపటేలు హత్యకు కారకుడు. ఆ తరువాత పోలీసులు దుర్మార్గులైన దుండగులను నిర్మూలించే ఉద్దేశంతో అక్కడ సమీపంలోవున్న చాదుపల్లి, పోల్కంపల్లి, ఆకాశపూరు, చింతపట్ల' కొత్తపల్లి, మేడపల్లి, తాడిపర్తి, జానపలూరు గ్రామాలలో అంతటా తిరిగిరారు.

రేషన్ కొత్తగల్లా

హైదరాబాద్, నవంబర్ 18

శాస్త్రీయముగా గోధుమ కొరతవీర్పడి కందులపల్ల దినానికి ఒక వ్యక్తికి ఒక ఛటాకు వరకు గోధుమలు తగ్గించబడినవి. ఒక వారంలోపల కొత్తగోధుమల స్టాకు మాకు అందగలదని ఆశించవైనది. అప్పుడు తిరిగి గోధుమలు ఎక్కువ ఇవ్వగలమని ఆశించవైనది.

ఆదివారం నవంబర్ 19, 950 తారీఖు నుండి హయిదరాబాదు సికిందరాబాదు నగరాలలో యీక్రింది ప్రకారముగ మార్పులు చేయబడిన రేషన్ ఇవ్వబడును.

బియ్యం	1	ఛటాకు
గోధుమలు	1	,,
ఎర్రజొన్నలు	4	,,

మొత్తం 6 ఛటాకుల దినానికి ఒక పెద్దవానికి

గట్టంబియ్యం	2	ఛటాకులు
ఎర్రజొన్నలు	4	,,

మొత్తం 6 ఛటాకులు ఒక పెద్దవానికి.

తెలంగాణములో నెహ్రూ జయంతి

హైదరాబాదు, 18-11-50:

మధిర పట్టణములో అతి వైభవంగా భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ 61 జన్మ దినోత్సవము జరిగినది. నెహ్రూ చిత్రపటము పూలరథములో 62 ఎడ్ల జతలతో మంగళ వాయిద్యములతో - జయ జయ నినాదములతో పట్టణములో పట్టణములో అన్నివీధులనుండా ఊరేగించి చేయబడినది. తదుపరి మధిర తాలూకా కాంగ్రెసు అధ్యక్షులైన శ్రీ దెరుకుపల్లి హనుమయ్యగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది. తమ హైదరాబాదు నగరములో కార్మిక కష్టంపై అటవీ శాఖా మాత్యులు శ్రీయుత పల్లారి బసవరాజుగారు పాల్గొనారు.

తదుపరి అమాత్యులు పండిత నెహ్రూగారిని అభినందించిరి. మరియు వరంగల్లు జిల్లా అధ్యక్షులను శ్రీ బొమ్మకంటి సత్యనారాయణ రావుగారు శ్రీ నెహ్రూగారిని గురించి విపులముగా ఉపన్యసించిరి. అనంతరము యీ మహోత్సవ సందర్భం జరిగిన వక్తృత్వ వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులు మరియు విద్యార్థినులకు శ్రీ మంత్రి గారిచే బహుమతులు పంచబడినవి. "జనగణమన" జాతీయగీతముతో సభ ముగిసినది.

మహబూబ్ నగర్

నవంబర్ 14 వ తేది ఉదయం ప్రభాత ఫేరీలు జరిపిరి. మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెసు కార్యాలయములో జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పల్లెర్ల హనుమంతరావుగారు జెండా ప్రతిష్ఠ గావించిరి. సాయంత్రము 3 గంటలనుంచి 6 గంటల వరకు నగర మంతటను నెహ్రూజీ చిత్రపటపుతో బండ్ల ఊరేగింపు జరిగెను. స్కౌటు పోలీసు దళములతో 2000 విద్యార్థులు జాతీయ నినాదములు, గేయములతో ఉత్సవములో పాల్గొనిరి. ఉత్సవము "పురానా తాలూఖుదారి" వద్ద ముగిసెను. అరగంట 9 గంటలవరకు బహిరంగ సభ జరిగెను.

సభకు శ్రీ హనుమంతరావుగారు అధ్యక్షత వహించిరి. స్థానిక బాలికల ఉన్నత పాఠశాల బాలికల 'వందే మాతరమ్' తో కార్యక్రమము ప్రారంభ మయ్యెను. పిమ్మట షోలాపూర్ ఉద్యోగము, లక్ష్మణ మూర్తి అను విద్యార్థి తెలుగులో నెహ్రూగారిపై ప్రకటిత గీతములను చదివిరి. అనంతరము శ్రీ రామారావు వకీలు భారత ప్రధాని విదేశాంగ విధానముపై శ్రీ ఏగూరి చెన్నప్ప జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షుడు హైద్రాబాదు కౌంసిలుపట్టు మ్యునిసిపల్ బోర్డుల కర్తవ్యములపై, మహమ్మద్ పహిల్వాన్ గారు కాంగ్రెసు ఆదర్శములపై నగర బాలభట సంఘ కార్యదర్శి శ్రీ పి. వి. ఆర్. కృష్ణారావు హిందూ దేశము మత ప్రమేయములేని రాజ్యము అను శీర్షికపై ఉపన్యసించిరి. అధ్యక్షులు తమ ఉపన్యాసములో మహాత్మా జవహర్‌లాల్ చూపిన సత్యాహింసపరిణామే భారతదేశపు సుస్థిర శాంతి యత్నపు లోనగూర్చి గలపని ఉద్ఘాటించిరి. శ్రీ కె. సిద్ధిలింగప్పగారు కందన సమర్పణ మొనరించిరి. జనగణమనతో సభ ముగిసెను.

14 వ తేది మధ్యాహ్నము స్థానిక పాఠశాలలు తమతమ ఆవరణలో నెహ్రూజీ జన్మదినోత్సవములు జరిపెను.

అమెరికాకు పరిపిగా

ఈ తెలుగు వస్త్రాలు

ఈ యేడు భారతదేశం ఎగుమతుల్లో సముచితాభివృద్ధి

వాషింగ్టన్, నవంబర్ 17:

ప్రస్తుతం అమెరికాకు మిలియన్లకొలది భారతీయ వస్త్రపు తానులు చేరుతున్నాయి. ఇటీవలి చరిత్రలో భారతదేశంనుండి వస్త్రాన్ని యింతగా అమెరికా దిగుమతి కావించుకోవడం ఇదే ప్రథమం.

భారతదేశంలో చాలా శతాబ్దాలనుండి వస్త్రాన్ని తయారు చేస్తున్నాకూడా యితర దేశాలనుండి బట్టల్ని దిగుమతి కావించుకుంటూనే వచ్చింది. భారత దేశం వస్త్రాన్ని ఎంత పరిపిగా ఉత్పత్తి కావించినా పదహారేండ్ల క్రితం వరకు అమెరికాకు ఎన్నడూ వస్త్రాన్ని ఎగుమతి కావించింది ఉండలేదు.

ఈ యేడాది భారతదేశం విదేశాలకు వెయ్యి మిలియన్ గజాల నుడ్డను ఎగుమతి చేస్తున్నది. అంటే ఎగుమతుల్లో యీ యేడు భారతదేశం జపాన్‌కు తరువాత దేశంగా నిలుస్తున్నది.

భారతీయ వస్త్రాల్ని గురించి అమెరికా కొనుగోలుదారులకు ఎక్కువ అభిప్రాయమూ లేకపోగా భారతదేశపు బట్టలకు యితఃపూర్వం వారు తెప్పించుకొనలేదు.

భారతదేశపు వస్త్రాల రేటు విషయమై అమెరికా కొనుగోలుదారులు యిటీవలరోజు మాడు నెలలక్రితం తెలుసుకున్నారు. కనుక భారతదేశంనుండి అందరు బట్టలు తెప్పించుకోడం సబబుగా ఉందని అతడు అభిప్రాయ పడుతున్నట్లు భారతీయ టెక్స్‌టయిల్ పరిశ్రమప్రతినిధి ఒకాయన తెలుపుతున్నాడు.

బాపూ భోదనలను అనుసరిస్తే నేపాలంచానికి మోక్షం

మిస్ మురీల్ లెస్టర్ అభిప్రాయం

అలహాబాద్ నవంబరు 16

మహాత్మా గాంధీజీ మరణానంతరం భారతదేశంలో ఆయన సిద్ధాంతాల్ని నమ్మకంగా అనుసరించుకున్న అనుయాయులు చాలా తక్కువమంది ఉన్నారని గాంధీజీకి ప్రియమైన అనుయాయులు లండన్‌లో గాంధీజీకి ఆతిథ్యమిచ్చిన వ్యక్తి మిస్ మురీల్ లెస్టరు తన అభిప్రాయాన్ని వెలుబుచ్చింది- ఆమె యిప్పుడు 7వసారి భారతదేశానికి వచ్చింది.

భారతదేశం స్వాతంత్ర్యం పొందినందుకు సంతోషాన్ని కలిగిస్తూ ఆమె నెహ్రూ ప్రభుత్వానికి అభినందన లర్పించింది. దేశ సమస్యల పరిష్కారానికి దేశోన్నతికి నెహ్రూ ప్రభుత్వం కానాన్నిక కావిస్తున్నదని ఆమె అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. భారతీయులు నెహ్రూనట్ల విశ్వసపాత్రుగా పరిగణించాలని ఆమె కోరింది.

మహాత్ముని సిద్ధాంతాల అనుసరణలో నే ప్రపంచానికి మోక్షం ఉన్నదని మిస్ లెస్టర్ అన్నది.

దీపావళికి రక్తతర్పణ

మధ్యప్రదేశ్‌లోని గిరాయులలో సంఘర్షణ

ఘోరి చావు, 16 మందికి గాయాలు

నాగపూర్, నవంబరు 16

మధ్యప్రదేశ్‌లోని ఛందాపజిల్లాకు చెందిన అర్జున్‌జీ గ్రామంలో నవంబరు 12 న జరిగిన కొట్లాటలో పలువురు వ్యక్తులు చనిపోయారు, 16 మంది గాయపడ్డారు.

దీపావళి పండగ సందర్భంలో ఏర్పాటు యిన ఒక సంతలో నిమ్నజాతీయులు కొందరు తప్పుత్రాగి యితరులతో అగారక్షణగా ప్రవర్తించడం మూలంగా కల్లోలం ప్రారంభమై కొట్లాటగా మారింది. చివరకు జాతీయకూడా ఉపయోగింపబడ్డాయి.

పోలీసులు వెంటనే వచ్చి పరిస్థితి నిలిపివేసి ప్రమాదాన్ని నివర్తించారు.

ఈ సందర్భంలో 15 మంది అరెస్టు జరిగారు.

పోస్టాఫీసులు

సరిస్థానమంతటా 43 పోస్టులేర్పరచడానికి నిర్ణయం

హైదరాబాదు, నవంబరు 18

హైదరాబాద్ పోస్టల్ డివిజన్ పరిధిలో తంత్రానంలో 43 కంటెంట్ పోస్టు ఆఫీసులు తెరవ నిర్ణయించింది. ప్రస్తుతం హైదరాబాద్ సికిందరాబాద్ ప్రధాన నగరాలలోగల పోస్టు ఆఫీసులు కాక ఇంకా తొమ్మిది ఆఫీసులు ఏర్పరచబడుతవి. ఇవి వేరంపేట, విమానాశ్రయం, నల్లకుంట, చార్‌మినార్, పాలీబండా, లాలాగూడా, రెజిమెంటల్ బజార్, బోయిగూడ, ముషీరాబాదు, ఖైరతాబాదులలో, ఏర్పరచబడుతవి. ప్రస్తుతం ఖైరతాబాదు పోస్టు ఆఫీసు హెడ్ పోస్టాఫీసు ఇకనుండి సైఫాబాదు పోస్టు ఆఫీసు గా వ్యవహరించబడుతుంది.

ఔరంగాబాదు జిల్లాలోని 13 పోస్టాఫీసులు గుల్బర్గా జిల్లాలోని 10 పోస్టాఫీసులు హైదరాబాదు పోస్టల్ డివిజనులోనికి తీసుకొనబడుతున్నవి- ఇవి ఇంతవరకు బొంబాయి పోస్టు మాస్టర్ జనరల్ ఆధీనంలో ఉన్నాయి- కొత్తగా పోస్టు ఆఫీసులు తెరవే ప్రదేశాలు ఇవి.

వరంగల్, ఇల్లందులపాడు, కొత్తగూడెం, మహబూబాబాదు, భీర, నాగాయపేటు, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, కడ్వాల, వరంగల్, ఇల్లందులపాడు, కొత్తగూడెం, మహబూబాబాదు, భీర, నాగాయపేటు, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, కడ్వాల, సిద్దిపేట, మంథని, మధ్వాల్, తూర్పూర్, పూర్ణా, భోపాలి, వల్లగొండ, అనంతపూరు, అర్మూర్, బోధన్, నంగారెడ్డిపేట్, పాలకుర్తి, అసిఫాబాదు, కాగజ్‌నగర్, విజారాబాదు, బసీరాబాదు, జడ్చర్ల, కంకిల్లి, పదాశివపేటు, హిమాయత్‌నగర్, పర్వాల్, బర్మాల్, మధిర, జనగాం, తుంగతుర్తి, మునీరాబాదు.

శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి

బ్రహ్మోత్సవం. పట్టిపల్లి ఫలకొనుమా

స్వస్తి శ్రీ విక్రమనామ సంవత్సర కార్తీక శు 8 మంగళవారము (17 నవంబర్ 1950) మొదలుకొని కార్తీక బ॥ 1 ఆదివారము (26 నవంబర్ వరకు) స్వామివారి ఉత్సవాలు జరుపబడుతవి.

యునోకు టిబెట్ ప్రతినిధులు

న్యూఢిల్లీ, నవంబరు 17

టిబెట్ విషయమై యునోలో చర్చించడానికి గాను ముగ్గురు వ్యక్తులతో కూడిన టిబెట్ రాయబారవర్గం త్వరలో న్యూయార్కు బయలుదేరనున్నది. ఈ ప్రతినిధి వర్గానికి టిబెటన్ మంత్రి జాపా సున్దాంగ్ అధ్యక్షత వహిస్తారని తెలుస్తున్నది. ఈ ప్రతినిధి వర్గంలో నవాంగ్ సిసూల్ సేన్, టంగ్యిల్ చెపోయాంలేక యితర సభ్యులుగా ఉంటారు.

ఈనాడు టిబెట్‌లో 13 సంవత్సరాల యీడు గల దలై లామా 14వ దలై లామాగా నిలువబడ్డాడు. లాసాలోని పొటాలాలో జరిగిన లాంఛనప్రాయమైన ఉత్సవంలో అన్ని అధికారాలు అతనికి దత్తం కావించబడ్డాయి.

అంటుగోగముల నివేదిక

రవివారం నవంబరు 11, 1950 తో అతిరథుల వారంలో ప్లేగు కేసులు మూడు లింగంపల్లి బిసోలేషన్ ఆసుపత్రిలో క్రొత్తగా చేర్చబడినవి ఇందులో ఒకకేసు పరిజీమండి (హైదరాబాదు నగరం) మీరాలం కాలువలో హైదరాబాదు జిల్లాలోని గారేపల్లి గ్రామమునుండి ఒకటి పూడూరు గ్రామమునుండి ఒకటి వచ్చినవి.

గత సంవత్సరము ఇదే వారంలో ప్లేగు ఎవ్వరికీ తగలలేదు. ఎవ్వరూ చావలేదు బ్రహ్మణవాడి (బేగంబజార్ యాకుత్‌పురా) మహల్లానుండి ప్లేగు కలరాదేసే మూడు ఎలుకలు పట్టుకోబడినాయి.

ప్లేగు తగిలిన ఇల్లు దాని పరిసర గృహాలు శుభ్రం చేయబడ్డాయి. ఎలుక బొరియలు తూడ్చబడి విషవాయువు పెట్టబడినది. బోనులద్వారా ఎలుకలను చంపడము జరుగుతున్నది.

2. 861 ప్లేగు కేసులు ఈ వారంలో చేయబడినవి.

అందిన వివరములబట్టి ఈ వారంలో బిసోలేషన్ ఆసుపత్రిలో 11 ప్లేగుకేసులకు చికిత్స జరుపబడుచున్నది.

మదిరలో జవహర్‌లాల్ జన్మదినోత్సవము

బహిరంగ సమావేశంలో కార్మిక మంత్రిప్రసంగం

వరంగల్:- నవంబరు 15

శ్రీ నెహ్రూ జన్మదినోత్సవాన్ని జరుపు నిమిత్తమై మధిరలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో కార్మికమంత్రి గా. వి. రాజమన్నారుగారు ప్రజల శ్రీజవహర్‌లాల్ నెహ్రూ వారుకత్వాన్ని అనుసరిస్తూ ఉండవలసి దని అఖండ భారత నిర్మాణంకొరకు తమ శాయశక్తులా ప్రయత్నించవలసినదని ఎజలను శ్రీ రాజాగారు మనఃపూర్వకముగా కోరినారు. 8 మేల మంచికి మించి అనమానే శములో పాల్గొన్నారు.

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ భారతప్రజానీకానికి చేస్తున్న సేవలను కొనియాడి ప్రసంగిస్తూ అనుసరించి శ్రీ. వి. వి. రాజు శుభాకాంక్షలను తెలిపినారు. శ్రీ నెహ్రూ) ఒక గొప్ప రాజనార్యధురంధరుడు, ఒక తత్వవేత్త, ఒక రచయిత ఒక అంతర్జాతీయ ప్రఖ్యాతగడుపు ఇంతేగాక పరిపూర్ణ మానవత్వము మూర్తీభవించిన మనిషి యని శ్రీ రాజు చెప్పినారు.

శ్రీ నెహ్రూ అంతర్జాతీయ విషయాలలో అనుసరించిన మార్గాన్నిగూర్చి కొట్లాడుతూ శ్రీ రాజు. శ్రీ నెహ్రూ గాంధీ తత్వాన్ని ప్రపంచములో చాటుకున్నాడని తెలుపి దేశాలపైన మాపిడే దృక్పథము వ్యతిరేకతాన్ని ప్రపంచ దృష్టిలో పెంపొందించుచున్నదని చెప్పినారు. శ్రీజవహర్‌లాల్ నెహ్రూ) పేద ప్రపంచ రాజకీయ దురంధరుల జాబితాలో ఒకటిగా చరిత్రలో స్థిరతారయై వెలుగగలదు.

శ్రీ రాజు భువనగిరికి వెళ్ళుతూ మార్గమధ్యములో రచ్చపాలెం, కోదళ్ల గ్రామాలకు వెళ్ళారు. ఈ రెండు గ్రామాలలో మాట్లాడుతూ ఆయన గ్రామస్థులందరూ గ్రామాలను స్వయం సమృద్ధముగా చేయుటకు కాంతియుతముగా పని చేయవలయునని చెప్పినారు. స్వాతంత్ర్యం అనగా ఎవరి ఇష్టంవచ్చినట్లు ఏదైనా చేయడం గాదు. చిన్నచిన్న పోట్లాటలు, హింసాత్మకములైన పనులు చేయవద్దని ప్రజలకు ఆయన ఉపదేశించినారు ఖమ్మంలో శ్రీ రాజు, శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవ సమావేశంలో పాల్గొని, ఆయన వరంగల్‌నకు బయలుదేరెడు స్వయం కాంగ్రెసు కార్యకర్తల సమావేశములో మాట్లాడినారు.

ఏడ్వ్యధి అయిన ఖైదీకి శిక్షతగ్గింపు

హైద్రాబాదు ప్రభుత్వ జైళ్ల మాన్యుయల్‌లో నూతన మైన మార్పు

సికింద్రాబాద్, నవంబరు 17

హైద్రాబాద్‌లోని ఖైదీలకు విద్యా విషయకమైన కార్యక్రమాలల్లో పాల్గొన్నది. విజ్ఞాన సముపార్జనలో శ్రద్ధ చూపించేందుకు గాను హైద్రాబాద్ ప్రభుత్వం జయిల్ మాన్యుయల్‌ను మార్పు కావించింది.

విద్యావిషయిక కార్యక్రమాల్లో పాల్గొని హైద్రాబాద్ ప్రభుత్వ విద్యాశాఖచే నడుపబడే పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యే ఖైదీకి పదిరోజుల శిక్ష తగ్గించబడుతుంది.

ఒక యేడాదిలోగా విద్యాశాఖ నిబంధనావళి ప్రకారం ఏర్పాటు చేయబడ్డ పుస్తకాలు చదవడం, వ్రాయడం, లెక్కలుచేయడం మున్నగునాటిలో ఉత్తీర్ణుడైన ఖైదీకి 30 రోజుల శిక్ష తగ్గించబడుతుంది.

శ్రీ నెహ్రూ అస్సాం నిధి

రూ 958418-14-8 వసూలు

న్యూఢిల్లీ నవంబరు 16

అస్సాం భూకంప బాధితుల సహాయార్థం భారత ప్రధాని శ్రీ నెహ్రూకు యిచ్చిన వరకు 958418-14-8 రూపాయలు వసూలయ్యాయి.

■జనరల్ కె. యం. కరియప్ప ద్వారా భారతీయ సైనికశాఖ 50 వేల రూపాయలు పంపించింది.

బ్రిటిష్ తూర్పాఫ్రికాలోని భారతీయుల నైరోబీలోని భారత ప్రభుత్వ కమిషనర్ ద్వారా 31311-15 0 పంపింది. అమెరికాలోని బార్ దీపుల ప్రజలు ఛీఫ్ కమిషనర్ కార్యదర్శిద్వారా 7,501 పంపారు.

పోలియో టీకాలు

అంటువ్యాధి నివారణకు టీకాలు

హైదరాబాదు, నవంబరు 18

పోలియో వ్యాధి నివారణకు టీకాలు వేయడం ఈ వారంలో ప్రారంభమవుతుంది. ఈ టీకాలు ఆరు నెలల పిల్లలకు వేయబడుతవి. ఈ టీకాలు ఆరు నెలల పిల్లలకు వేయడం ఇదే మొదటిసారి. ఈ టీకాలు ఆరు నెలల పిల్లలకు వేయడం ఇదే మొదటిసారి. ఈ టీకాలు ఆరు నెలల పిల్లలకు వేయడం ఇదే మొదటిసారి.

కంట్లకు బాధయిలు
కట్టు వారు.

ఇదియొక అపక్లిష్టమైన వృత్తి
మీకండ్లకు ఏ ప్రాధాన్యమునిత్తారు, అనుభవములేనివారికి గాని అప్పగించ వద్దు ఉత్కృష్టం మూసబడిన వారినుండి సలహా పొందండి: -

మేనేజరు, షోరూం, కాఠానా:-

డాక్టర్ ఎస్. ఎం.
లు క్కాన్

డి. ఓ. ఎస్. సి. (మొదటితరగతి),
కంట్లపరీక్షకుడు, మరియు ప్రత్యేక అద్దములు కట్టువారు, సుల్తాన్ బజారు, హైద్రాబాదు పక్కా పోస్ట్ నెం. 5277.

Khan & Sons

ఉచితము



ప్రసిద్ధిచెందిన బ్లాక్ ఆయిల్ నెం. 555 యు. డీలక్స్ వాడెడంవల్ల వెనకటి కురులు శాశ్వతంగా నల్లబడతాయి. బట్టు రాలిపోవడం ఆపడమే కాకుండా అందమైన నిడుపాటి ఉంగరాల జుట్టు పెరగడానికోద్పడుతుంది. బట్టలను నివారించును. మెదడుకు చల్లదనాన్ని చేకూర్చుతుంది. సువాసన కలదు. ఒక సీసా వెల రు. 2-12-0 అ పూర్తి కోర్సు మూడు సీసాలు రు. 6-8-0 అ. ఈ నూనెను గురించి పత్రికలలో ప్రచారం చెయ్యడం కోసం ప్రతి సీసాతో పాటు ఒక ఫ్లాస్టిక్ కిష్టువాచ్ (10 సం॥ వత్సరాల గ్యారంటీ చెయ్యబడింది) ఒక లండన్ న్యూ గోల్డు ఉంగరం ఉచితంగా ఇవ్వడానికి నిశ్చయించాము.

మరి... సరకు వచ్చేకపోతే ధర పూర్తిగా వాపసు చేస్తాము. మూడు సీసాలు పంపిన వారికి రిజిస్టర్డ్ ఉచితం. పైగా పాలకు ఉంగరాలు 4 గడియారాలు కూడా, ఉచితంగా వస్తాయి. వెంటనే తెప్పించుకోండి. ఈ అవకాశం మళ్లీ మళ్లీ రాదు. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో మాత్రం జరపబడును.

KHAN AYURVEDIC
Pharmacy (G.R.H.)
P.B. 95.
AMRITSAR

రేడియో
రి పేర్లలో
మంచి పేరును గమనించుడు
దీర్ఘ సేవ మరియు
శ్రవ్య ఆనందమునకు

అ న్లా
రేడియో - టెలివిజన్
ఇంజనీయర్లు
అమెరికాలో శిక్షణ పొందిన
ఇంజనీయర్
పర్యవేక్షణ క్రింద ప్రయివేటు
టెస్టింగు
లేబరేటరీ
2773 × మార్కెటు వీధి
సికింద్రాబాదు
[STD]

నవాబ్ మన్సబ్‌జంగ్ బహదర్ సూచనల ననుసరించి మారేడ్‌పల్లిలో

మూడు వల్లీల వేలం

సికింద్రాబాద్ మారేడ్‌పల్లిలో పోలీస్ బాకాలు॥ నెం. 1 లోని పై 66 మరియు 96 ఎ. అనుపాదిన బల్లుగల మూడు విలువగల వల్లీలను సుమారు 157 వదరపు జాగా వైశాల్యంగల వేలంచేయబడును. 1950 నవంబర్ 25 వ తేదీ సాయంత్రం 5 గంటలకు దినువంతరం చేసినవారు పై వల్లీలను వేలంలోకి విక్రయింపబడును. అమ్మకపు వివరాలు తదితర వివరములకు మాతో సంప్రదించుడు:

మహమ్మద్ ఖలీల్లా ఖాన్
అక్షనీరు

రే॥ ఆ॥ మొదటి అంతస్తు బాలాజీ బాగ్ ఇంటర్ కాలేజ్ ఆవరణ డిగ్రీ కాలేజ్ సికింద్రాబాద్ ఎదురుగా: ఫోన్ నెం.

Khan & Sons

గోలకొండ పత్రిక

వికృతినామ సం॥ కార్తీక శు॥ ౧౦ ఆదివారము

కాంగ్రెస్‌లో విభేదాలు

నాసిక్ సమావేశ అధ్యక్ష పద నీతినిగూర్చి ప్రతివాదును ప్రస్తావించుకి పోటీచేసిన ఆచార్య కృపలానీగారు, ఆ సమావేశము వలన జరుగుచున్నదో, అందుకు కారణాలేమియో, దీనిని శోలగించుట యెట్లో యోచనచేయలేకున్నారు. ఆ దరును శ్రీవైష్ణవులే కాని చేపలబుట్ట మాత్రము మాయమైనదను లోకోక్తి యొకటి కలదు.

ఈ సందర్భమున అఖిల భారత స్థాయిలో శ్రీ కృపలానీగారు కాని శ్రీ ప్రఫుల్లచంద్ర ఘోష్ గారు కాని కాంగ్రెస్‌సంస్థను నిర్మలము చేయుటకు యెంతవరకు ఉపయోగపడగలరను నది ముఖ్యమైన ప్రశ్న. కాంగ్రెస్‌లోని అతర్భాగముగా యేర్పడిన ఆచార్య కృపలానిగారి పక్షము గాని, కాంగ్రెస్‌కు వెలుపల ఒక ప్రత్యేక పక్షముగాయేర్పడిన, శ్రీప్రఫుల్లచంద్ర ఘోష్‌గారి పక్షముగాని కాంగ్రెస్ శరీరములో ప్రవేశించిన వ్యాధికి నరియైనదికిత్స చేయగలుగునా యను ప్రశ్న ప్రజలకుకలుగుట సమంజసమే. వీరు యింతటి తీవ్రవ్యవహారచర్యను తీసికొనినారు. వీరు బెంగాలులోని సుమారు మూడువంతి కాంగ్రెస్ వారులతో కలసి కాంగ్రెస్ నుండి నిష్క్రమించి మరొక క్రొత్త పక్షమును స్థాపించారు. ఇతర రాష్ట్రాలలో యిట్టి విభేదాలు పొడసూపుచున్నవి.

మనదేశములో కాంగ్రెస్ సాధారణ జరిగి సుమారు అరువదిసంవత్సరాలు గడచినవి. ఈ అరవది సంవత్సరాలలో కాంగ్రెస్ నాయకులైన అతిరథ మహారథులలో తీవ్రమైన అభిప్రాయభేదాలు కలిగి, కుర్చీలు విగిన నిదర్శనాలు చూపించ వచ్చును. కాని ఆ సందర్భాలలో కాంగ్రెస్ యీ నాడు యెదుర్కొనుచున్న విషమ పరిస్థితిని యెదుర్కొనలేకున్నారు. ఎట్టి విభేదాలు ఉన్నప్పటికిని విదేశ ప్రభుత్వమును తొలగించి, స్వరాజ్యమును సాధించు ఒక పవిత్ర ఆశయముతో కాంగ్రెస్ వారు లందరిని బంధించి యుంచెను తిలక్‌కు కాంగ్రెస్‌తో అభిప్రాయభేదాలు కలిగినప్పటికిని, మోతీలాల్ చిత్తరంజన్ దాసులు, అసెంబ్లీ ప్రవేశమును అనుకూలించి ఒక ప్రత్యేకపక్షము యేర్పాటు చేసినప్పటికిని, సుభాష్ చంద్రబోస్ గాంధీ నాయకత్వముమీద తిరుగుబాటు చేసినప్పటికిని ఆనాటి కాంగ్రెస్‌లోని యే వర్గమునకు గూడ అవినీతి, స్వార్థపరత్వముయొక్క బురద అంటకొని యుండలేదు.

కాంగ్రెస్‌కు అధికారము వచ్చిన తరువాత పరిస్థితులు మారిపోయినవి. కాంగ్రెస్‌సంస్థను నిర్మలము చేయవలసిన ఆవశ్యకత యీనాడు ప్రస్ఫుటముగా కనపడుచున్నది. ప్రతి రాష్ట్రము నందును కాంగ్రెస్‌వారి అవినీతిని గూర్చియే ప్రజలలో అసంతృప్తి యేర్పడుచున్నది. సర్వత్యాగములకు సన్నద్ధులై, సర్వస్వమును మాతృదేశమునకు సమర్పించిన మహనీయులను గూర్చియే, యీనాడు అనేక విషయాలు వినుచున్నాము. అధికారము వచ్చిన మూడు సంవత్సరాలలోనే. యింత తీవ్రమైనపరిస్థితి యేర్పడుట శోచనీయము. కాంగ్రెస్ సంస్థలో అవినీతి ప్రకటితమును ప్రశ్నించుట జేయవలసిన బాధ్యత యీనాడు ప్రతి కాంగ్రెస్ వాదిమీదను కలదు. ఈ అధిసమస్యాధానమేమి?

వ్యవసాయశాఖ కార్యక్రమము

హైదరాబాదు, నవంబర్ 18

నవంబర్ 14, 1950 తో అఖిలభారత సంవత్సరంలో జరిగిన వ్యవసాయరంగం తరుచు మేఘావృతమైనదిగా ఉండింది. కానివానలు లేవు. పగటివేళ ఎండ ఉష్ణము ఉండింది. రాత్రులలో చలిగా ఉండింది. మంచు చాలా తక్కువగా కురిసింది. కరీఫ్‌పైరులకోతలు కాజరుగుతున్నవి. మొదటివాటిని పరిపైరు కోత జరుగుతున్నది. ఇంతవరకు ఉన్న పైర్లు చాలా వరకు బాగున్నవి.

ఈ పక్షములో గోత్రభావులకు యిచ్చిన 12 దరఖాస్తులు మంజూరు చేయబడి వరదు పైకము కూడ వాటి నిర్మాణం కొరకు పంచిపెట్ట బడినది. వీటితో మొత్తం బావుల దరఖాస్తులు 447 మంజూరు చేయబడినవి.

వ్యవసాయ దారులకు తక్కావీపైన 22 నూనె మరలు, పంచిపెట్టబడినవి. ఏప్రిల్ 1, 1951 నుండి ఇంతవరకు పంచబడిన నూనె మరల సంఖ్య 317. ఈ నూనెమరల కొరకు జి. బి. పంపులు పట్టుకూడా జారీచేయబడినవి.

11 మరబావగళ్ళు హైదరాబాదు కొరకు, 3 హయిదరాబాదు కొరకు, 8 రాయిచూరు కొరకు, 3 పర్భనీ కొరకు జిల్లాలలో డబుల్ షిఫ్టు నిష్టంపైన నవంబర్ 15 నుండి మరబావగళ్ళు దున్నటాన్ని ప్రారంభించటానికి కేటాయించబడినవి.

విత్తనాల పంపకము:-

ఈపక్షములో 1,594 మణుగులగోధుమ విత్తనాలు 3,188 మణుగులజొన్నవిత్తనాలు పంచిపెట్ట బడినాయి. ఈవిధముగా మొత్తం, 280 ఎకరాల భూమికి సరిపడిన 20, 147 మణుగుల విత్తనాలు పంచబడినవి.

2, 708 మణుగుల మంచిజొన్నవిత్తనం పంచిపెట్టబడినది. ఈ విత్తనము 1, 556,518 ఎకరాల పొలానికి సరిపడును.

ఈ పక్షములో 1,119 మణుగుల మంచి వరి విత్తనం పంచబడినది. ఎ, బి, తరగతివిత్తనాల భూములు కూడ వీటితో పంచబడినవి. మొత్తం వరివిత్తనాల పంపకం 18,578 మణుగులు అయినది. పద్నాలుగువేల పశువులు సర్వజనులు వాడకంలో ఉండే ఉద్దేశముతో వరి పొలాలకు 53 మణుగుల పద్నాలుగు విత్తనం యీ పక్షంలో పంచబడినది. దీనితో మొత్తం 428 మణుగుల విత్తనం అయినది.

ఎరువులు భూసారం

ఈ నెలలో 538 టన్నుల తేలిక సెనగపిండి పంచబడినది. కటివరకు యీ పిండి 13,954 టన్నుల పంపకము జరిగినది. 71 టన్నుల వరి ఎరువు 3 టన్నుల యితరభూసారాలు కూడ పంచబడినవి. ఈ విధముగా మొత్తం 2, 714 టన్నుల పంపకము జరిగినది. 4641 పౌనులవరకు పల్ఫర్ పంచబడినది. ఇది 1,45,083 ఎకరాల పొలానికి సరిపోవును. దీనితో మొత్తం 5,72,920 ఎకరాలకు సరిపోయే 17,916 పౌనుల పంపకము జరిగింది.

ప్రచారము ప్రచురణము

వ్యవసాయశాఖ చేత వివిధ వ్యవసాయశాఖ విషయములపై 8 పత్రికా ప్రకటనలు జారీ చేయబడినవి. ఆ విషయాలే ఆల్ ఇండియా రేడియో హయిదరాబాదు కేంద్రము నుండి రెండు దినాలు వరుసగా ప్రచారము చేయబడినవి. హయిదరాబాదు రేడియో ఉద్యోగులు వివిధ వ్యవసాయక విషయముల పై గ్రామస్థుల కార్యక్రమాలు జరిపారు.

క్రొత్త ప్రణాళికలు

అధికాహారోత్పత్తి కొరకు బ్యాలెట్ ఉపసంఘ సమావేశం ఒకటి జరిగింది. ఇది నవంబర్ 4, 1950 న జరిగినది. యీ సమావేశంలో అధికాహారోత్పత్తికి సంబంధించిన విషయ, ముఖ్య విషయాలు దాని అభివృద్ధిని గూర్చి చర్చించబడింది. యీ క్రింది క్రొత్త ప్రణాళికలు అంగీకరించ బడినవి.

1. 20 ఎకరాల భూమికి సరిపడ్డ పద్నాలుగు పశువుల విత్తనం పంచిపెట్టుటకు ఒక ప్రణాళిక.
2. అధికాహారోత్పత్తి ప్రణాళిక కొరకు అవసరమైన అధికారి ఉద్యోగులు.
3. బొరంగాబాదులో గోధుమ జొన్నల కొరకు పరిశోధన, విత్తనపు నమూనా పథకం ఫారం స్థాపన.
4. మరబావగళ్ళు దున్నటకు యెడ్లు డబుల్ షిఫ్టుల్.
5. పైర్ల పోటీ ప్రణాళిక కొరకు అవసరపు ఉద్యోగులు.
6. జీళ్ళబార్లు కొనటానికి అవసరపు నిధుల మంజూరి.
7. నిజామాబాదుజిల్లా భోధన్‌బాన్సువాడా కొరకు ఒక విశాలమైన వ్యవసాయాభివృద్ధి ప్రణాళిక.
8. అధికాహారోత్పత్తి ప్రచార ప్రణాళిక కొరకు ఉద్యోగుల మంజూరి.
9. తెలుపుకొన పిండి వరి ఎరువుల పంపకం ప్రణాళిక కొరకు తేలుపేసు పనులకొరకు ఉద్యోగముల కొరకు మంజూరి.
10. క్షేత్రయోగ, కూర్చు పిటిని హైదరాబాదులో పర్యవేక్షణ ఉద్యోగిని పొందించుట.

అధికాహారోత్పత్తి

(శ్రీ) డి. వి. జి. కృష్ణమూర్తిగారు

"ఆహారమే బలమను" సామెత వ్యక్తులకే గాక దేశములకు గూడ బాగా అన్వయించును. అనగా జాతియొక్క శక్తి, పటిష్టత్వములు ఆహార సాధనములపై ఆధారపడియున్నవి. ఏదేశమైనను తన ప్రజలకు ఆహారమివ్వలేనిచో ప్రపంచ వ్యవహారములలో ప్రాధాన్యత జాలకుండుటయే గాక చాలా శాలలను నిర్వీర్యమగును. కనుక స్వాతంత్ర్య భారతదేశము తనయాధీన లేనిదాన్ని ఆహారలోటుతో పోరాడించుట శోచనీయము. దినదినాభివృద్ధి గాంచుచున్న జనాభాకును, ఆహార పరిస్థితికును చాల శాలమునుండి పొందికే లేదు. యుద్ధముమూలముగా యీ పరిస్థితి బహుతీవ్రతరాలైంది. దానికితోడు దేశవిభజనచే ఆహారధాన్యాల సధికముగా పండించెడు ప్రదేశములు యితరులకు చెందిపోవుటచే మరీయిబ్బందులకులిగింది.

భారతదేశములో ఆహారకొరత 10 ప్రతిశతమాత్రమేగలదు. దేశములోని అతిశయమగు వ్యవసాయ సంపత్తిని గమనించినచో నీ కొరతను కొద్దికాలములో పూర్తిచేయుట కష్టతరమగాదు. గత కొన్ని సంవత్సరములనుండి పాలిసా సుమారు 180 కోట్ల రూపాయల విలువగల ఆహారధాన్యములను దిగుమతిచేయుచున్నాము. అందువలన దేశీయ ఆర్థికస్థితి పై పెద్దబరువొకటి పడింది. ప్రధాన మంత్రిగారు 1951 వ సంవత్సర మప్పటికి ఆహారవిషయములో దేశము స్వయం సంపూర్ణత నొందవలెనని నిశ్చయించియున్నారు. ఏమైనకానీ, ఇతర దేశములనుండి ఆహారధాన్యము కొనబడదు. అందువేరాయ ఆహారపరమ వ్యక్తి యుద్ధమున కుండువంత ప్రాముఖ్యత నిచ్చి 1956 కి ఆహారవిషయమై స్వయం సంపూర్ణత నొందుటకు ప్రయత్నములు గావించవలెనని యుద్యోగించి యున్నారు.

గత మహాసంగ్రామము పూర్వము హైదరాబాదు సంస్థానమందు సుమారు 70,000 టన్నుల బియ్యము 10,000 టన్నుల గోధుమలు కొరతయు డెబిది. ఇతరధాన్యాల విషయములో స్వయం సంపూర్ణతయుండెబిది. పంటభాగాలు పండే ప్రదేశాలలో 30,000 టన్నులజొన్నలు, పప్పులు మొదలగు ధాన్యములు మిగులుగా యుండి యెగుమతి చేయబడుచుండెబిది. అనగా నికరమైనదానిలో 4,000 టన్నుల ఎగుమతి మేయు చేయు. యుద్ధకాలములోనగును పలు సంవత్సరాలు యీబ్బందులు అధికాహారోత్పత్తి యుద్యమము ఆవరణలో పెట్టబడెను. ప్రతి మనుష్యుడు వ్యాపారులు పలు విస్తీర్ణాన్ని తగ్గించి ఆహారధాన్యంపంటకు అధికము చేయుటకై కొన్నిచర్యలు తీసికొనబడెను. కాని యీ ప్రయత్నములకు కొన్నిఆటంకము ఏర్పడెను. సంస్థానమంతటను కల్లోలమేర్పడి గ్రామప్రాంతములో నేద్యమే జరగలేదు. పైగా పట్టణజనాభా అధికమైంది. కనుకసంస్థానములో ప్రస్తుత ఆహార సమస్యలో ముఖ్యనియమమేమంటే పట్టణ జనాభాకు తండి గింజలను పంపకపరచడమే హైదరాబాదులో ప్రస్తుతము 21,5000 టన్నుల ధాన్యాగారకలదు- అనగా యుత్పత్తినిది సుమారు 10 ప్రతిశతమాత్రమేయున్నది.

ఆహారధాన్యాల పంటను అధికంగా పండించుటకై అవలంభింపబడిన హయిదరాబాదు ప్రణాళిక గత సంవత్సరములో ఇండియా ప్రభుత్వ పథకము ననుసరించి యున్నది. ఇప్పుడు యితర రాష్ట్రాలలో జరగబడుచున్న ప్రణాళికల కనుగుణ్యముగా యిక్కడకూడ కొంచెము సంవత్సరముల ప్రణాళిక చేయబడింది. దీనిలక్ష్యము 1951 52 జాతికి 1,33,000 టన్నుల అదనపుధాన్యాన్ని పండించడమైయున్నది.

అధికోత్పత్తిని సాధించుటకు రెండుమార్గములు కలవు. ఒకటి ఎక్కువభూమిని సేద్యం క్రింద చేర్చడము; రెండవది యిప్పుడు సాగుబడి యున్నదు భూములోనే అధికపరిమాణపు పంటలు పండించుట. ప్రస్తుతము సుమారు 12 అధికాహారోత్పత్తి ప్రణాళికలు అమలులో నున్నవి. వీనిని మూడు వర్గాలక్రింద చేర్చవచ్చును.

మొదటివర్గంలోని ప్రణాళికలు పూర్తయిన చిత్తశుద్ధుల వాడుకచే అధికోత్పత్తిని సాధించుటకై యుద్దేశింపబడినవి. ధాన్యోత్పత్తిని బహుళ్యరగా అధికము చేయుమార్గములలో మేలురకపు విత్తనాల యుపయోగము మొదటియైయున్నది. అనాదిగ దేశీయ మన రైతులు పుష్కలవిత్తనముల విలువను గ్రహించియున్నారు. ఇట్టివిత్తనములవలన 10 నుండి 30 ప్రతిశతివరకు పుష్కలత యెక్కువగును. కాబట్టి రైతులకు పుష్కల విత్తనాలను అందజేయుటకై వ్యవసాయశాఖ చాలశాలము నుండి కృషిచేయుచున్నది. ప్రస్తుత మీశాఖ వారియొద్దనరిలగోధుమ, జొన్నల మేలురకపు విత్తనాలు చాలాగలవు. వీటి పుష్కలమగల పంటలో కనీసము 10 ప్రతిశత అధికముకలుగును. వ్యవసాయ శాఖవారి లక్ష్యము, వరి, గోధుమ, జొన్నల క్రిందగల విస్తీర్ణము నంతయు నీలైనంతత్వరలోపుత్తమ విత్తనాలక్రింద తేవవేసనియున్నది. ఇదేగనుక జరిగినచో సంస్థానంలో లక్షటన్నుల పాత్యమైతే సంస్థానంలో లక్షటన్నుల పంటుఅధికం కాగలదు. 1949-50 లో దాదాపు 3000 టన్నుల పుష్కల విత్తనాలు రైతులకు యీయబడినవి. 1950-51 లో 4,500 టన్నుల మేలువిత్తనములు పంచి పెట్టబడలేని యుద్దేశింపబడినది.

రెండవవర్గములోని ప్రణాళికల యొక్క లక్ష్యము ఎరువులు, రసాయనిక పదార్థముల ద్వారా యుత్పత్తిని యెక్కువ చేయుటలేనియున్నది. ఎరువుల విలువకూడ మనదైనందున యెరువులు వాడుచున్నారు కాని యేమో యొక కారణముచే వారిదగ్గర యెరువుపదార్థములను వారు పూర్తిగా వుపయోగించుటలేదు. పశువుల పేడలో చాలా భాగము వంటచెరకుగా కాడబడుచున్నది. ఆకులు, రసాయనిక యెరువు అమోనియా సల్ఫేటు, సూపర్‌ఫాస్ఫేటులను బహుతక్కువమంది రైతులు వాడుచున్నారు. గత కొన్నిసంవత్సరాలనుండి వివిధరకపుఎరువులను పరిపైనధరలలో రైతులు కందుగాటు లోనుంచి వాటినివాడునిరిగా పుపయోగించునట్లు చేయుటలేనని పెద్ద ప్రయత్నాలు చేయబడెను పరిపైరుకు ఎరువు నిస్తాను పేరశేషపిట్టు విస్తారముగా వ్యాప్తిలోనికి వచ్చినది. సంస్థానంలో లభించే పేరుశనగపిట్టులో చాలాభాగమప్పుడు రైతులు పరిపంటకు అధికంచేయుటకై వాడుచున్నారు 1950 51 లలో 50,000 టన్నుల పేరుశనగపిట్టును 9,000 టన్నుల ప్యాడిమిక్చర్ అను ప్రత్యేక యెరువును, 4,000 టన్నుల అమోనియా సల్ఫేటును పరిపైనకు యెరువుగావాడుటకై రైతులుకందజేయబడెను ఈ యెరువుల వుపయోగమువలన 35,000 టన్నులవరి అధికంగా పండగలదని అంచనా వేయబడింది.

భూసారమును పంటదిగుబడిని హెచ్చించుటకై పచ్చియెరువుల వాడుట యొకప్రత్యేకమైన పద్ధతియైయున్నది. ఈ పద్ధతి పరంపరాప్రాంతములో విస్తారంగా అమలులో నున్నది. పచ్చియెరువుగా విశేషంగా వాడుటకై హైదరాబాదు సంస్థానములో చాలకోట్లను ముఖ్యంగా నీటివసతిగల రాయలసీమ ప్రదేశము లందు నుంచి అనగా ఆకులు మొదలగు వాడి ఈ పద్ధతిని వ్యాప్తిలోనికి తీసికొని రాగలదని నిర్ణయముతో పచ్చియెరువుల పంటవిత్తనాలు తగ్గింపబడెను. రైతులకందజేయబడినవి.

మూడవవర్గపు పథకములోని పాలిదల సౌకర్యములను వృద్ధిచేసి తద్వారా వుత్పత్తిని హెచ్చించడం లక్ష్యంగా నుండెను. ప్రస్తుతం అనేక పెద్దజలధార ప్రణాళికలు ప్రథమ్యశిక్షణలో నున్నవి. వీటిలోకొన్నిటిని గ్రామము జరుగుచూ యున్నది. కురికొన్ని పూర్తికావచ్చినవి. కాని అధికాహారోత్పత్తి ప్రణాళికలో దీర్ఘబడిన పథకాలలో చెడిపోయిన చెరువులను బాగు చేయుట క్రొత్తబావులను త్రవ్వుటయు నీటితోడే యంత్రములను పరిపూర్ణచేయుట మున్నగు కార్యక్రమములుగలవు. 1951 సంవత్సరాంతమునకు 1272 పాడుబడిన చెరువులను బాగు చేయుటకు పబ్లిక్ హెల్త్ శాఖవారు ఒక కార్యక్రమాన్ని తయారుచేశారు. ఈ చెరువులక్రింద 938,2 యెకరముల భూమి సాగుబడి అవుతుంది. వీటిలో ను మాత్రము 4 000 చెరువులపని అప్పుడే పూర్తి అయింది. చెరువులకు మరమత్తులేగాక ప్రతి యేటా 1000 బావులు త్రవ్వించవలెనని నిర్ణయించబడింది. తమ తమ భూములలో బావులను త్రవ్వించ దలచువారికి ఒక్కొక్క బావికి 3,500 రూపాయలవరకు తక్కావీ అప్పు యీయబడును. బావి నీటితో మరి పంచవర్షములవరకు ఆహారధాన్యమునే పండించిన వారికి అప్పులోనివవడంతు మాపుచేయబడును. నీరు కోయుటకై 400 ఇంజన్లను వాటి కవసరమగు పంపులతో సహా తక్కావీ అప్పులద్వారా లభించేటట్లు చేయవలసినకూడ నిశ్చయించబడినవి. తటాకములను సెలగొట్టేటని చాలా భాగము పూర్తి అయింది. గత సంవత్సరం కరీపం 7 లక్షల ఇంజన్లు వాటి కవసరమగు పంపులతో స్థాపించబడినట్లు తెలియుచున్నది. ఇంకా నీటితోడే ఇంజనులను కొనుక్కొనుటకై రైతులకు తక్కావీ అప్పులు యీయవలెనని నిశ్చయించబడినది. రాష్ట్రానికి తగు దరఖాస్తులు రావలసియుండుటచే మరీ పేరు ఇంజన్లు పనిచేయడమగును. ఈ విధంగా చెరువులు మరమత్తులవలన యింజనుల స్థాపనవలన దాదాపు 100,000 టన్నుల ధాన్యము అదనంగా పండుతుంది.

పీళ్ళను, బంజరు భూములను సేద్యానికి తెచ్చుటకైగూడ యొక కార్యక్రమము తలపెట్టబడింది. సెప్టెంబరు 1948 సంస్థానమందలి కొన్ని ప్రదేశాలలో కల్లోల పరిస్థితులు గంభీరంచడంచేత చాల భూములు వ్యవసాయమే లేకుండాపోయింది. ఈ పరిస్థితి యెక్కువగా ఉత్తర జిల్లాలో నేర్పడినది. ఆ జిల్లాలో కొన్ని గ్రామాలే నిర్జనమైనట్లు వార్తలు వచ్చినవి. పశువులుకూడ చాలనష్టమైనవి ఆ స్థలాలలో పీడు పడినవి. ఇట్టి భూములు తిరిగి సేద్యంక్రిందకు తెస్తే ఆహారధాన్యోత్పత్తి యెంతో యెక్కువగా కాగలదు. కాని యిది సులభముగా జరుగదలచినంతే ట్రాక్టర్లను నియోగించవలెను. గత సంవత్సరం 17 ట్రాక్టర్లు కొనబడినవి. అంతకుముందు 13 వుండెను. ఈ 30 ట్రాక్టర్లద్వారా యీ చేయుచున్నవి. ఇంకా 45 ట్రాక్టర్లు కొనబడును. ఈ మొత్తం 75 ట్రాక్టర్లు ప్రతి యేటా 40,000 యకరాల భూమిని దున్నగలవు. ఇందువలన 3144 టన్నులవంటి అధికంగా లభించగలదు. వ్యవసాయదారులు స్వతంత్రంగా ట్రాక్టర్లు, యితర వ్యవసాయపనిముట్లు కొనుక్కొనుటకై ప్రోత్సాహించుటకు తిగ్గు వడ్డీలపై అప్పుల నీయబడెనని నిశ్చయించబడింది. అప్పుడే కొందరు రైతులు కొన్నారు. వారు తమ యిరుగుపొరుగు వారల పొలాలను దున్నడానికికూడ సహాయపడుచున్నారు. ప్రభుత్వము తలపెట్టిన కార్యక్రమం [illegible] పత్తరం [illegible] వలన పంటల దిగుబడి చాల తగ్గుచున్నట్లు ముఖ్యంగారి జోస్యంటుల యీ మధ్య దెబ్బతింటున్నవి. ఈ ప్రయోగములు నమీ మండలి వుపయోగపడ్డాయా యెరుక్కొనబడుచున్నవి.

మన అధికాహారోత్పత్తి ప్రణాళికలో ముఖ్యాంశములివి. ఈ పథకాలన్నిటిని తరచుగా విమర్శించడం జరుగుచున్నది. ఈపథకాలింతవరకు పూనుకొలేదు కాలేదనియు ఆహార సమస్యను పరిష్కరించ జాలవనియు కొందరనడం వినుచున్నాము. అయినప్పటికిని ఆహారధాన్యాల పరిమాణం అధికం కాకపోయినచో అధికోత్పత్తి ఆశించుట [illegible] పలేదు. అధికోత్పత్తికై ముఖ్యాంశక్రమములు వుత్తమమైన విత్తనాలు, ఎరువుల సమృద్ధి, తగినంత నీటి పారకర్యమని ప్రతిరైతునకును తెలిసిన విషయమే. ప్రభుత్వమువారి అధికాహారోత్పత్తి ప్రణాళికలో పంటపండించుట కవసరమగు మూడు సౌకర్యములను రైతులకు లభించజేయుటయే ప్రధానమైన విషయం కాబట్టి యీ కార్యక్రమంతా యే విధంగా నిర్వహింపబడుచున్నదో తెలుసుకొనడం అర్థం కాకపోయేలేదు. వర్షములు సకాలమున కురియకనో, వరదలు, తుఫానులు వస్తేనుతప్ప యీ కార్యక్రమం నిష్ఫలితమయ్యే అవకాశం లేదు. ఒక వేళ అధికాహారోత్పత్తి వుద్యమమే నిష్ఫలమైతే దేశానికిచ్చిన యొక్క ఆశయే అడియాశ అవుతుంది.

ప్రభుత్వమువారు అధికాహారోత్పత్తి ప్రణాళికలన్నీ రైతులు తమ భూములు అభివృద్ధి పరచుకొనడానికి, దేశములో యిది వరకెన్నడూ నవీనమైన యెరువగవలసిన లాభాలను పొందుటకు దోహద మొసగునట్టివి. ఈ వుద్యమమునపై ప్రభుత్వము ప్రతి యేటా రెండున్నరకోట్ల రూపాయలను ఖర్చుచేయుచున్నది. ఈ ప్రయత్నాలు ప్రభుత్వం తరపున యెంతగా జరిగినప్పటికిని వాస్తవంగా అధికాన్ని వుత్పత్తిచేసే రైతులు మహాదారంగల్లనే మన ఆహార సమస్య పరిష్కరించబడుతుంది. కాబట్టి భూభాగం మందులు, సేద్యగాండ్రు తమ యావచ్ఛక్తిని యీ మహోద్యమములో వినియోగించవలెనని విజ్ఞప్తి. మన దేశంలోవున్న లక్షలకొలది పెద్దరైతులు, చిన్నరైతులు సమిష్టిగా కృషి చేస్తేనే తప్ప మన లక్ష్యం చేకూరదు. కాబట్టి దేశ శ్రేయస్సునే ప్రధానంగా గైకొని మన లక్ష్యాన్ని సాధించడానికి చెమటోడ్చి కష్టించి పని చెయ్యవలెను. మన లక్ష్యం సాధ్యమయ్యేంతవరకు విశ్రమించ కూడదు. ఆహార విషయంలో స్వయం సమృద్ధతను సాధించడమే మన ఆదర్శం. 1961 నాటికి మనము దీనిని సాధించాలి.

"విశాలాంధ్రాదే"

"నవంబరు 26 న జరపండి"

విజయవాడ, 18-11-50

విశాలాంధ్ర మహాసభ కార్యదర్శి డా॥ ప్రకాశ్ చంద్ర శతపథి గారిట్లు ప్రకటించుచున్నారు:-

మూడుకోట్ల ఆంధ్రులను మూడుగాష్ట్రములందువనూ, మూడుసంస్థానములందువనూ చెల్లాచెదురుగా నున్నాము. మూడుకోటి ఆంధ్రుల అభివృద్ధి, ఆంధ్రదేశ సౌభాగ్యం రాణించజాలక గిడసబారి పోతున్నది. మన నదీజలాన్ని మనం వినియోగించ జాలకున్నాము. మన ప్రాజెక్టులు మనం నిర్మించుకొనజాలక పోతున్నాం. మన వ్యవహారాన్ని మనం చక్కదిద్దుకోలేక పోతున్నాం. ఈ అనాదరణ స్థితినండి కోలుకొని, మనమభివృద్ధి నందవలెన్న విశాలాంధ్ర మే కల్యాణము. అప్పుడు గాని మన కష్టాలీడేరవు. మన సంపత్తి అభివృద్ధి నందదు. కనుక, ఆంధ్రాపండితులంతటా నవంబరు 26 న విశాలాంధ్ర దినోత్సవ దినముగా పరిగణించి వాడవాడలా గ్రామగ్రామాలా, పాఠశాలలు యందునూ, పెద్దలు, పిన్నలు విద్యార్థులు, యువకులు సభలు జరిపి, విశాలాంధ్ర పత్రికా నిర్మాణమున కర్పించి తీర్మానములు చేసి, పత్రికలకు, నైజాము పటేలు, రాష్ట్రపతులకు, విశాలాంధ్ర కార్యస్థానం విజయవాడకు పంపి, మనందరి మహోద్యమమును బలపర్చగోరుచున్నాను

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలు!

వివిధ శక్తుల స్వరూపాలు

రచన: కె. సభా

ఆంధ్రాను తెలంగాణాను అవినాభావ సంబంధం వుంది. ఏనాటికైనా ఏకం కావలసిన కళ్లా అండాలు యివిరెండున్నూ. అయితే ప్రజలు తుదిక్షణం బాధలు మాత్రం పడుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం గనుక కాంగ్రెస్‌వాళ్ళు విమర్శిస్తే అది కమ్యూనిస్టు విమర్శ అంటారు. పథకాలు పెడితే ఆకాశ వర్గమంటారు. ఇంకా సంకుచితంగా మాట్లాడితే అంటారు. ఇక తదితరులు విమర్శించుతే వారిని కమ్యూనిస్టు లనవచ్చు. లేదా సోషలిస్టు లనవచ్చు. ఈ పరిస్థితి కాంగ్రెస్‌లోని గ్రామీణులను కలవరింతలు పెట్టింది. కమ్యూనిస్టులు కావడానికి, కనీసం అనిపించుకోడానికి, అలాగే సోషలిస్టులు కావడానికి అనిపించుకోడానికి ఇష్టపడేవారు, కాంగ్రెస్‌ను విడుచుకోలేనివారు, గాంధీజీ శిష్యులైనవారు, కాంగ్రెస్ తెచ్చిన స్వాతంత్ర్యాన్ని ఆర్థిక స్వాతంత్ర్యమూ రూపొందించుకోవాలన్న వారు, పేదరైతులు కూలీలు, కార్మికులు, ఈ గ్రామీణ వర్గాలు, పీటీ ప్రతినిధులు పెద్ద ఇరకాటంలో పడ్డారు. సంక్షోభంలో పడ్డారు. ఇటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం కాంగ్రెస్ మనుగడకు ప్రమాదం తెస్తుకోవడం అసలు కాంగ్రెస్ ఉనికికే ప్రమాదం.

అంత ఒకటి రెండు సంవత్సరాల ఆలోచనలతోనే ఆవేశాలను అది విస్మరించగలదు. ఈ వెనుక రంగాజీ ఉద్యమంలో కనబడిన ఆశాలత గ్రామీణ వర్గాలను ఆకర్షించింది.

అదొక నినాదాన్ని యిచ్చింది. "కాంగ్రెస్‌లో ధనికవర్గాల ప్రాబల్యం నశించాలి" అంటూ ఉద్బోధించింది. "కాంగ్రెస్‌లో గ్రామీణులు విరివిగా చేరి ఆధిపత్యం స్వాధీనం చేసుకోవాలి" అంటూ ఎలుగెత్తి చాటింది. "జమీందార్లకు నష్టపరిహారం ఎందుకు?" అని ప్రశ్నించింది. "జమీందార్ల విభాగాలు పోవాలి" అంటూ నినదించింది. ఫ్యాక్టరీలు జాతీయం కావాలి. అంటూ ప్రకటించింది. కార్మికుల వేతనాలు హెచ్చాలి" అన్నది. "వ్యవసాయ కూలీలకు కూలీరేట్లు పెంచాలి" అంటూ ప్రచారాన్ని లేవదీసింది. 'బానిస విద్యావిధానం పోవాలి" అంటూ ప్రబోధించింది. "పల్లెకూ రేడియో, పాఠశాల, రోడ్డు, గ్రంథాలయం కావాలి" అంటూ ఆందోళన లేవదీసింది. "అప్పు చేయండి వ్రాజెక్టులు నిర్మించండి" "సంక్షోభాన్ని తగ్గించండి, బ్లాక్ మార్కెట్టును నిర్మూలించండి" (గాంధీగారు కూడా చెప్పారు సూత్రం) అంటూ సమస్యా పరిష్కారాలకు సూత్రాలు చెప్పింది. "సహకార సంస్థలను పెంచండి" "వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి విరివిగా కలుగుచుకుని"

"ఆహారోత్పత్తి పెరగాలంటే వ్యవసాయదారులు పెరగాలి" అంటూ పేద కొలదు సభలు పెట్టి లక్షల కొలదీ తీర్మానాలు చేసింది.

గాంధీజీ శిష్యులు. కాంగ్రెస్‌వాదులు. గనుక ఈ తీర్మానాలు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాయి, ఖండిస్తున్నాయి, కించపరుస్తున్నాయి, ప్రభుత్వం ఊరుకోలేక తిప్పింది గాదు.

ఈ పరిస్థితులు ఏర్పడడానికి ఆంధ్ర దేశంలో ప్రభుత్వ నిర్వాహకులైన మంత్రులూ ఎక్కువగా: ఈ శాసనోల్లంఘన వాదులూ ఎక్కువగా విడిపోయారు. ఈ విడగొట్టడాన్ని ప్రజలే చేశారు.

సామాన్యంగా ప్రజల్లో, మంత్రివర్గం రాష్ట్ర కాంగ్రెస్ వర్గమూ అంటూ రెండు పక్షాలు కనబడినై.

ఈ ప్రభుత్వం ఇంత అనుకూలాలుండీ ఇబ్బందుల పడిపడ్డదని రాష్ట్ర కాంగ్రెస్ అడిగితే, రాయబారాలు పెట్టి ఖాతరీ చేయక బడతేయు. సమస్య ఆలోచనలు లేక పోయినై.

ఇ- అదనుగా తీసుకొని గ్రామీణోద్యమ ప్రజ రైతులూ ప్రజా రాజ్యోద్యమవాదుల్లో ఆవేశం ఎక్కువ మంత్రివర్గాన్ని పెద్ద పెద్ద సభల్లో తీవ్రంగా విమర్శించారు. ఇలా ప్రతి కలకాలుడు ప్రతి విమర్శలు రేగడం కాంగ్రెస్‌లో యాదవులం పుట్టిందనుకోవడం పుట్టిందనుకోవడం పాడి విపోయింది.

ప్రకాశంగారి పాత్ర!

ఈ సమయంలో నేనింకో విశేషం జరిగింది. ప్రకాశం పంతులుగారు కాంగ్రెస్ హైకమాండును గూడా ధిక్కరించి రాష్ట్రప్రభుత్వానికి ప్రతిపక్షం అయ్యారు. తొలిరోజుల్లో ఆ పేరుకు కొద్ది మాసాలకే వారిమీద విశ్వాస రాహిత్య తీర్మానాన్ని పెట్టి ఆ మంత్రి వర్గంలోనివారే మరో మంత్రి వర్గాన్ని ఎన్నుకున్నారు, ప్రధానిత్వం తెలుగువారి నుండి తప్పుకుని ఆరవ వారి చేతిలో పడింది. ఇక ఆంధ్రుల ఆగ్రహాలు ఆవేశాలు పొంగిపోయి మంత్రులను దుమ్మెత్తి బట్టడం పారంభించారు. మంత్రుల సభలు అల్లరిపాలైపోయినై.

అప్పటి నుండి ప్రకాశంగారు మంత్రుల వ్యవహారాలను, ప్రభుత్వం పోకడలను ఆక్షేపిస్తూ విమర్శించారు. చివరికి మంత్రులు చేసిన ఆక్రమాలు ఇంకో వంకా ఢిల్లీకి వెళ్లి హైకమాండు యెదుట పెట్టారు. విచారణకు రాక పోవడంతో ప్రజల్లో విసుగు పుట్టింది. ఇందులో ఏదోవుంది అనేభావం ప్రబలిపోయింది. ఈలోగా ప్రకాశంగారు "ఈమంత్రులు అసలు కాంగ్రెస్ హైకాయ" అంటూ అన్ని సభల్లోనూ బహిరంగంగా చెప్పటం ప్రారంభించారు. వీరి ఘాటికి తట్టు కోలేక ప్రకాశంగారి అనుచరులైన సాంబయ్యగారిద్వారా మంత్రివర్గ పతనం మనం కలిసి పోతాయు, రైతు కూలీ ప్రజల కార్మికోద్యమ వాదులను, రంగాజీ ఉద్యమ వాదులను అణచి వేద్దామ అంటూ కళావారిద్వారా రాయబారం పంపు మన్నారు ఈ కాంగ్రెస్ వృద్ధ కేసరి వినిపించు కోలేదు. మిగిలింది మళ్ళీ మాత్రమే.

కళావారి పాత?

ఇక ఈ కాంగ్రెస్ కలవరింతల్లో కళావారి చేయి యెంతవరకున్నదని మనం తెలుసుకుంటేనే గానీ అసలు కథ అర్థం కాదు రాష్ట్ర కాంగ్రెస్, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎడముఖం పెడముఖంతో వ్యవహరిస్తున్న పట్టాభి సీతారామయ్య గారు అఖిల భారత కాంగ్రెస్ ఎన్నికలకు పోటీ చేస్తానని స్థిరం కావడంతో, పీట్లు పట్టాభి గారికే అంటూ మదరాసునుండి ప్రకాశం గారు, ఢిల్లీనుండి రంగారావు ప్రకటనలు చేస్తూ దేశంలోని పీటర్లను పీట్లిమ్మని విజ్ఞప్తులు చేశారు.

ఔరా? ఆంధ్రత్వం ఎంత ఐక్య కాన్యూర్తిత్వం అనుకున్నారు అంతా. వారు అధ్యక్షులు కావడంతో ప్రభుత్వ మంత్రి వర్గంలో ఒకరైన కళావెంకటరావు గారిని [illegible] ఇవ్వడమైనది. ఇక్కడికి [illegible] హోలు కేంద్రంగా మొగ్గలు వేశాయి.

"వీరిపైన క్రమశిక్షణ చర్య తీసుకుంటున్నాను" అని రాష్ట్ర కాంగ్రెస్ అంటే "దానిని మేము రద్దుచేస్తున్నాము" అంటూ కళావారు అందుకు నేనూ. మంచిదైనా చెడ్డదైనా సరే రాష్ట్ర కాంగ్రెస్ తీర్మానాన్ని బ్రిడ్డుకొట్టడం వారు పనిగా వుంచుకోవడంతో పాటు "నేనంటు కోపమే కార్యదర్శి నమ్యావంటూ" తన "విశాల ఆశయాన్ని" రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం లోనే ప్రకటించారు. ఇలాగా పోరుపాలు పెంచుకొని బాధ్యతలను విడుచుకొని అది రద్దు యిది రద్దు అంటూ ఎన్నికలు ఆపించారు. మధ్యవర్తి భోట్లుగారిని తెచ్చుకొని తమ పట్టునెగ్గలేదని తేలిన వెనుక ఆయన అన్యాయం చేశాడన్నారు. పాటిల్ గారిని పిలిపించుకొని అప్పటికి సాధ్యంగాక జరగ లేదన్నారు. చివరికి "రాష్ట్ర కాంగ్రెస్సే రద్దు అంటూ ప్రకటించారు. ఇది కళావారి పాత్ర.

ఎందుకు రద్దు చేశారు?

సాధారణ ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు సాధించిన ఘనకార్యాలు లేకపోయినా, రాష్ట్ర కాంగ్రెస్ ఉద్యమాలు సాగించిన కార్యక్రమాలద్వారా కాంగ్రెస్‌పైన విశ్వాసం పెంచలేకపోయేలేదు. దీనికి తగ్గట్టు సోషలిస్టులకు ప్రచారం లేదు. తగిన మనుష్యులు లేరు. వారి కార్యక్రమాలు వ్యాప్తిలో లేవు. రంగాజీ ప్రకాశిక సోషలిస్టులు ప్రజాధారికను తీసిపోయారు. ఈ రుచిలో ఓటేసేకంటా. సోషలిస్టులు కార్మికులకు ఎక్కువ ప్రాతినిధ్యమిస్తే రంగాజీ ప్రభావం దేశంలో రైతులు ఎక్కువ గనుక రైతులకు ప్రాతినిధ్యం కావాలంటుంది. ఆ వెనుక కార్మికులకు, కళాజీవులకు, వృత్తి వర్గాలకు సంఖ్య నమసరించి ప్రాతినిధ్యం యివ్వాలంటుంది. అంచేత ఈ ఆంధ్రాలో సోషలిజం యెక్కువ రాణించలేకపోయింది. కమ్యూనిస్టులను నిషేధించడంవల్లా అవి మరుగులోనేవుంది. ఇతే ఎన్నికల సమయంలో దాని పాత్ర సోషలజానికంటే ఎక్కువగానే వుంటుంది.

ఈ పరిస్థితులవల్ల కాంగ్రెస్సు గెలుస్తుంది అనేనమ్మకం బాగుంది. వినవచ్చు కాంగ్రెస్ పతనాలను రాష్ట్ర కాంగ్రెస్ నిలబెట్టగలదని తుంటుం. కాపవభాలకుపోవాలనుకున్న ప్రతినిధులు రాష్ట్ర కాంగ్రెస్ ద్వారా కావలసిన్నాళ్ళి. అప్పుడే ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకోవచ్చు. అందువల్లా రాష్ట్ర కాంగ్రెస్‌ను తమదిగా చేసుకోవలసిన అవసరం బాగా కల్గింది. ఆ అవసరంతో పోటీ చేయాలి. రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం ధ్యేయంగా అవకాశాలు లేవు అందువల్లా మధ్యవర్తిత్వం కోరారు. అప్పుడూ వీలు గాలేదు. రద్దు చేశారు. అప్పుడూ వీలైంది కాదు.

ఇంకో సంఘటన!

ఈ రద్దుచేయడంతో పాటు ఎన్నికలు [illegible] కు సహాయంగా విచారణతో ఒక [illegible] ఎన్నుకోవడమైనది. ఈ విచారణలో ఏపోటీలు లేకుండా ఎన్నికైన నలభై మంది రాష్ట్ర కాంగ్రెస్ సభ్యులనుండే ఎన్నుకోవాలని హైకమాండు ఆదేశించింది. ఆ నలభైమంది పెద్దదైనా సరే రాష్ట్ర కాంగ్రెస్ తీర్మానాలూ కళావారున్నారు. ప్రకాశం, రంగాగార్లున్నారు. ఆ ఎన్నికల్లో మంత్రివర్గం ఓడిపోయింది. రంగాజీపక్షం మెజారిటీతో గెలిచింది. అది శ్రామికులకు కొంత ఉత్సాహాన్ని తెచ్చిపెట్టింది.

ఈనాటి పరిస్థితి!

అఖిలభారత కాంగ్రెస్ ఎన్నికలు జరగడంతో పట్టాభిగారు హైకమాండు నుండి తప్పుకోవడం జరిగింది. కళావారు కార్యదర్శిగానే వున్నారు. రంగాగారు కార్యవర్గ సభ్యులలోనే వున్నారు. అక్కడ ప్రకాశంగారు "కళావారు కార్యదర్శిగా వుండడానికి తగరు వారిని తొలగించండి" అని పథలలో తీర్మానాలు చేయించారు. వారిని తొలగించకుంటే రంగాగారిని రాజీనామా యిమ్మన్నారు.

ఒకే కళావారిని తొలగించడం అసాధ్యం అని అనిపించినట్లు. వారి కారణంగా ఆ బాధ్యతాయుత స్థానాన్ని రంగాజీ ఒదులుకోవడం గూడా జరగని పని. ప్రకాశంగారు ప్రచారం చేస్తున్నట్లు కాంగ్రెస్ నుండి బహిష్కరించాలని. రంగాగారు అంటున్నారు కాంగ్రెస్‌ను కామికులు ఆక్రమించుకొని వారిని రైతు కూలీ ప్రజాస్వామ్యంగా రూపొందించి గాంధీజీ ఆశయాన్ని తుడిచేయాలని అందుకే హైకమాండుతో సహకారంతో పాటు కాంగ్రెస్ డెమాక్రటిక్ ఫ్రంటును రంగాజీ పరిస్తున్నారు.

ఎన్నికలు జరుగుతాయి!

ఇన్ని చిక్కుల్లోనున్న ఎన్నికలు మాత్రం జరుగుతాయనే తెలుస్తున్నవి. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షస్థానానికి రంగాజీ పోటీపడ్డారు. అయన చేస్తారని గట్టిగా తెలుస్తున్నది,

ఇతేమీలో పోటీచేసే దెవరన్నదిమాత్రం తెలియటంలేదు. వర్గంమాత్రం మంత్రివర్గమే. అందులో ఎవరోఇంకా అనుకోవడంలేదు. ఎన్నికలు తప్పనిసరియైతే రంగాజీగారు తప్పనిసరిగానే కనబడుతున్నది.

ఇంకొక ఆలోచన?

అందుకే మంత్రివర్గం ఆలోచిస్తున్నదట. ఈ ఎన్నికలజరిగి ఢాందులో ఓడిపోవడం కంటే అసలు ఎన్నికలే జరుగనివిధిస్థితులను కల్పిస్తుంటే కాంగ్రెసు ప్రతినిధులకు నిలబెట్టే అధికారం హైకమాండుకు ఉంటుంది. అక్కడ ఎటూకళావారున్నారు. బలాబలాలు చూడకుండానని!

ఎటుపోయి ఎటువచ్చునో! ఉన్నపరిస్థితులివి.

గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ రాజమండ్రి.

నేటి రాత్రి నేటి రాత్రి

విజయవంతమైన మూడవ వారం

సంతోషాశ్చర్య సంగీతాలతో సికింద్రాబాద్ ప్రేక్షకుల్ని తన్మయపరుస్తున్నది.

టి. యన్. టి. వారి

అదృష్ట దీపుడు

(తెలుగు)

తారాగణం: టి. సూర్యకుమారి, నారాయణరావు, కుక్కాముల, లలిత, పద్మిని

రాజేశ్వర్ టాకీస్ - సికింద్రాబాదు ✱ విక్టరీ టాకీస్ - వరంగల్

ఈ రోజు మూడాటలు: 2-30, 6-30, 10 గంటలు

చక్రమియారి లీజు

భయంకర రోగాన్ని పారద్రోలండి!

జాండు వారి

మలేరియా మిక్చర్ వాడండి.

ఇది రోగమూలాన్ని వెను వెంటనే నాశనం చేయును.

జాండు ఫార్మాస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్
బొంబాయి 4
సికింద్రాబాదు ఏజంట్లు:— మెసర్సు డి. జె. పారఖ్ అండు జుమ్మామసీదు సికింద్రాబాదు

మీ జాక్ జర్దా
[తినదగిన పొగాకు]
రుచికరముగా నుండుటేగాక పడిసెము తెమడ దగ్గును నివారించుటలో రామబాణమని రుజువైనది. అన్నిచోట్ల దొరుకును. ఎల్లప్పటికి సీలుబందు ప్యాకట్టునే కొనుడు.
జిల్లాలలో ఏజంట్లు కావలయును. ఏజన్సీ వివరములు తెప్పించుకొనుడు
సేల్ డిపో మీజాక్ జర్దా
4546 మోజంజాహీ మార్కెటు— హయిద్రాబాదు ద.
Khan and Sons

నేటిరాత్రి ఫిలింకార్స్ నేటిరాత్రి

చోటీ బాబీ
—: తారాగణం :—
నర్గిస్, కరణ్‌దివాన్, శ్యాం.
దిలాస్ టాకీస్ హైద్రాబాదు.
ఈ రోజు మూడు ప్రదర్శనములు:- 3-30 6-30, మరియు 9-30
రాజశ్రీ వారి రిలీజ్

మండే తెరపై అతిసున్నిత ఘట్టాలను ప్రజ్వలింప జేయుచున్నది!
బొంబాయి టాకీస్ వారి
పలువురు తారలతో గూడిన
'జిద్దీ'
తారాగణము:— కామినీకౌశల్, దేవ్ ఆనంద్, వీరా, కుల్దీప్,
నేడు మూడాటలు:- 3-30; 6-30; 10 గంటలకు
మినర్వా టాకీస్
ఆక్సుఫోర్డు వీధి ఫోన్ 7419 సికింద్రాబాదు
అజంతా ఫిలిమ్సు విడుదల

నేటిరాత్రి జెమినీ వారి నేటిరాత్రి
నీషాన్
—: తారాగణం :—
భానుమతి, రంజన్
చిత్రా టాకీస్
కింగ్స్‌వే సికింద్రాబాదు
ఈ రోజు మూడాటలు: 3-30, 6-30, 10 రాత్రి
రాజశ్రీ వారి విడుదల

త్వరపడండి రమ్యమైన రెండవ వారము నేడే చూడండి
టాజ్ మహల్ టాకీస్‌లో
'మీనాబజార్'
నటీనటులు:— నర్గిస్, నాదిరా, కుల్‌దీప్, సప్రూ, గోప్, బుర్రో అడ్వాని, ఓంప్రకాష్ మొ॥
ఇది టిబార్ కా... మాయాబజార్ కూడా కాదు
ఇది ... లీలు "మీనాబజార్"
చూచి తెనివితీర ఆనందించండి మీరు ఖర్చు పెట్టిన పైసాలకు పూర్తి ప్రతిఫలం మీనాబజార్‌లో పొందండి

వాతఫలములు

లంకా లక్ష్మీ సూర్యప్రకాశ శాస్త్రి
[జాతక, ముహూర్త, పంచాంగ గణితజ్ఞులు]

20నవంబరు సోమవారం మొదలు 26 నవంబరు ఆదివారం వరకు గ్రహస్థితి :-

కన్యలో శని, కేతువులు, వృశ్చికంలో రవి, బుధ, శుక్రులు, ధనస్సులో కుజుడు, కుంభంలో గురువు, మీనంలో రాహువు, మీన, మేష, వృషభ, మిథున రాశులలో చంద్రుడు సంచరించెదరు.

వారఫలం:-

జన్మనక్షత్రము ననుసరించి ఆయారాశి ఫలముల గ్రహింపవలెను. జాతక పద్ధతిచే ఫలితములు కొన్ని మారవచ్చును. గాన వీటిని పరమ ప్రమాణములుగా భావించరాదు.

మేషం :-
అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం

ఈ వారంలో గూడా చాలా అనుకూలంగా వుండే లక్షణాలే కనపడుచున్నవి. ధనాదాయంలో చెప్పుకోదగిన అభివృద్ధి కన్పిస్తుంది. గాని దుబారా ఖర్చులు మాత్రం మానవలె. కుటుంబ వ్యవహారాలకు ఒక అనుకూల మార్గం కనపడుతుంది. ఇతరులకు అప్పు లిచ్చి విరోధాలు కొనితెచ్చుకోవద్దు. కోర్టు కచేరీ వ్యవహారాలలో అనుకూల లక్షణాలు కనపడక పోయినా మీకుమాత్రం తొందరపడి ఏపని చేయవద్దు. వృత్తి వ్యాపారాలలో కొన్ని మంచి మార్పులేర్పడవు. స్త్రీత్వ సంబంధం ఏర్పడుతుంది. బంధు మిత్రుల ఆనందం కోసం 20, 21 తేదీలలో ఎక్కువగా ఖర్చు అగు, దూర ప్రాంతాలకు ప్రయాణాలు.

వృషభం :-
కృత్తిక 2, 3, 4, పా, రోహిణి, మృగశిర 1, 2 పాదం

ఈ వారంలో ప్రతిపనిలోను సందేహాలు అనుకూలంగా జరగనిచేతఆందోళన ఈరెండు విధముగా బాధిస్తూ వుంటవి. పాపాపీంది ఏదోపని చేయాలని మీకుతీవ్రమైన ఉద్దేశ్యం కలిగినా ఏమిచేయవలెనో ఎట్లుచేయవలెనో తోచక చికాకు పడుతుంటారు. వ్యవహార వ్యాపారాలలో మీ ఆశయాలు నెరవేరుటానికి కొన్ని ఆటంకాలు ఏర్పడతవి. ముఖ్యకార్యక్రమం వెనకపడి పోతుంది. సంతానవర్గంలోని ఆరోగ్యతకుగాని, లేక వారివల్ల కలిగే చికాకులుగాని తొలగిపోతవి. అకాల భోజనం, నిద్రా లేమివల్ల 22, 23 తేదీలలో మీ ఆరోగ్యం సరిగా యుండదు.

మిథునం :-
మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా,

రవిశుక్రుల బలంవల్ల ఈ వారంలో ముఖ్యవ్యవహారాలు కొన్ని పరిష్కారమార్గంలోకి వస్తవి. అధికారులు సహాయం చేయకపోయినా మీ బుద్ధిబలంవల్ల పనులను సాధించుకోగలుగుతారు. పాండుమందు లాభించకపోవటం వల్ల మీ బుద్ధిబలం పనులలో బాగా ఉపయోగపడుతుంది. పరిస్థితులను గమనించకుండా ఇతరుల వ్యవహారాల్లో జోక్యం కలిగించుకోవటంవల్ల శ్రమ వ్యయమాన్ని పొందుతారు. తీవ్ర స్వభావం గల వ్యక్తుల మూలమున మీకు శ్రమకల్గును. వ్యవహారముల గురించిన జిజ్ఞాస విశేషంగా బాధిస్తుంటుంది. వ్యాపారాలకు సంబంధించిన పనులుగాని, సంపత్సంబంధమైన రాయబారముల గురించిన పనులుగాని ఈవారంలో పూర్తిగా నెరవేరవు.

కర్కాటకం :-
పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష

ఈ వారంలో మీ ఆదృష్టం చాలావరకు మంచిదనే చెప్పాలి. ఇతర విషయాలు ఎట్లాయున్నా ధనమునుగురించి ఇబ్బందులు తొలగిపోతవి. వ్యవహార రంగంలో అధికారుల సహాయం, మిగులుకున్నట్లుగాలబిస్తుంది. గాని పనులుమాత్రం పూర్తిగా నెరవేరవు. ప్రయత్నప్రయత్నాల్లో పైకి కనపడేటంతటివిశేష లాభం మీ చేతికిరాదు. ఉద్యోగ వ్యాపారాలలో అభివృద్ధికై అనేక విధములను నూతన ఆలోచనలు విశేషంగా జరుగుతవి. స్థిరాస్తి గృహ వృత్తిగములకు సంబంధించిన ప్రయత్నాలు సానుకూల పడతవి 22, 23 తేదీలలో మాతృమిత్రి సమాచారం, విలాసపరిశోధనలు.

సింహం :-
మఘ, పుబ్బ, ఉత్తర 1 పా,

రెండవ ఇంటిలో పాపగ్రహస్థితివల్ల మీకుటుంబ విషయాలలో చాలా చికాకుగా వుంటుంది. ఆర్థికపరిస్థితులను గురించిన జిజ్ఞాస విశేషంగా బాధిస్తుంటుంది. పరిస్థితులను గమనించకుండా ఇతరుల వ్యవహారాల్లో జోక్యం కలిగించుకోవటంవల్ల శ్రమ వ్యయమాన్ని పొందుతారు. తీవ్ర స్వభావం గల వ్యక్తుల మూలమున మీకు శ్రమకల్గును. వ్యవహారముల గురించిన జిజ్ఞాస విశేషంగా బాధిస్తుంటుంది. వ్యాపారాలకు సంబంధించిన పనులుగాని, సంపత్సంబంధమైన రాయబారముల గురించిన పనులుగాని ఈవారంలో పూర్తిగా నెరవేరవు.

కన్య :-
ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్రా 1, 2 పా

లగ్న చతుర్థాలలోని పాపగ్రహస్థితి మూలకంగా కృత్తి ఉద్యమాలలో శ్రమ, అధిక వ్యయ ఖర్చులు కలుగుతూ వుంటవి. మార్గాదికార్యక్రమాలు ఆటంకాలకు పోయి శ్రమపడుతుంటారు ఈ వారంలో మీ గృహమందు వుండని పనులు కలుగుతవి. ఇతరుల సలహాలను నమ్మి పాపపు కార్యాలకు పోవటం గాని, కారణంలేని విషయాలను గురించి భయపడటంగాని పనికిరాదు. ఆరోగ్యాన్ని గురించి చాలా జాగ్రత్తగానే వుండాలి. వృత్తి ఉద్యోగాలలో ఇతరులతో పోటీ లు వచ్చి జయంగా మీకు కావలసిన పనులు కాకపోవుటకలదు.

తుల :-
చిత్ర 3, 4పా, స్వాతి, విశాఖ 1,2,3,పా

ఈ వారంలో బహు చమత్కారంగా వుంటుంది. కావలసిన పనులు అకస్మాత్తుగా జరగటం; అవుతవనుకున్న పనులు కాకపోవడం జరుగుతుంది. ప్రయత్నప్రయత్నాలు వ్యాపారాలు లాభకరంగానే వుంటవి. దూరప్రాంతాలనుండి ధనలాభం, పోత్సాహం కలిగించే వార్తలందుతవి. మీకు స్వార్థోత్సాహాలను కలగచేసే మిత్రులు లభించటం వల్ల మీ బుద్ధిబలం పనులలో బాగా ఉపయోగపడుతుంది. పరిస్థితులను గమనించకుండా ఇతరుల వ్యవహారాల్లో జోక్యం కలిగించుకోవద్దు. 24, 25 లలో నిరుద్యోగమైనప్పటికి, శరీర అస్వస్థత.

వృశ్చికం :-
విశాఖ 4 పా, అనూరాధ, జ్యేష్ఠ,

ఈ వారంలో మీరు పనిలోను మీకిష్టసాధ్యాలను సమకూర్చుకొని ప్రవేశించటం మంచిదిగాని మిత్రులను నాయర్లను నమ్మి ఏ ముఖ్య వ్యవహారాల్లోను దిగవద్దు. డబ్బును గురించిన ఇబ్బంది అధికంగా వుంటుంది. చేతినిండా కారణంవల్ల ఎన్నాళ్ళనుండియో చేయవ ప్రయత్నాలు అయిపోతుందా అనే జిజ్ఞాస బాధిస్తుంటుంది. రాజకీయాల్లో మీ ప్రతిపక్షులకు ఎలాంటి ఏర్పడటంవల్ల మీకు లాభించవలసిన పనులలో గూడా అధికారులకు మీయందు ఆగ్రహం కలగటంవల్ల మీ పనులు ప్రతికూలంగానే వుంటవి. 22, 23 లలో ప్రయత్నాలకు విఘ్నాలు, శరీర అస్వస్థత.

ధనస్సు :-
మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం

మీ ప్రయత్నాలు ఒక మార్గంలోను పనులు మరొకమార్గంలోను ఉండేపరిస్థితి. తలపెట్టిన ప్రయత్నాలేవీ సకాలంలో జరిగే సూచనలేవీ లేవు. ఏవనిలో ప్రతిక్షణం భయం కలిగించే ఆటంకాలు మందుగా కనపడుతుంటవి. చిన్నచిన్న పనులకు గూడా విశేషంగా శ్రమపడవలసి వస్తుంటుంది. మీకు సహాయం చేయు వారు లేనివారు చేయలేరు. వ్యాపార వృత్తులలో శ్రమధారణ్యమేగాని ఫలితమేమియు కనపడదు. కోర్టు కచేరీ పనులు చాలా చికాకుగానే వుంటవి. గౌరవప్రతిష్ఠల కోసం పెనుగులాట ఎక్కువవుతుంది. 21, 25లలో ఋణదాతలవల్ల ఒత్తిడి, శరీర ఆరోగ్యం.

మకరం :-
ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2, పాదములు

ధనకుటుంబ విషయాలలో ఈవారం చాలా ప్రోత్సాహకరంగా వుంటుంది. మీరు ఇంతకాలంగా వూహించి యుండని లాభం పొందే అవకాశాలున్నవి. మీ సద్గుణం ఉదారస్వభావంవల్ల ఈ వారంలో కొన్ని ముఖ్యసందర్భాలలో విజయము, పదిమందిలో గౌరవముపొంద గలుగుతారు. స్థిరవాహన సందర్భాలలో మీకే ఆశ్చర్యం కలగేటట్లు అకస్మాత్తుగా కొన్ని సంఘటనలు ఎదుర్కొంటారు. విజయంగా పొందించ గలుగుతారు. మిమ్మల్నిలను భయపెట్టే వంచకుల మాటలను పరకుచెయ్యబడ్డు, సూక్ష్మంగా ప్రారంభించే పనులు ఈ వారంలో నిరాటంకంగా జరుగగలవు.

కుంభం :-
ధనిష్ఠ 3,4, పా, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3, పాదములు

ముఖ్యంగా మీ లగ్నాధిపతి మీ కష్టసుఖస్థానంలో సంచరించటం మూలకంగా మీరు పనిలో ప్రవేశించినా భయంకలిగించే ఆటంకాలు మందుగా కనపడినప్పుడు నిరుత్సాహ పడకుండుట. అయినా ప్రస్తుతంలోని కార్యస్థాన స్థితిక్రమములవల్ల వ్యాపారవ్యవహారాల్లో కొంతలాభకరంగానే యుండే సూచనలేకన్నవి. మిత్రులు ప్రోత్సాహపరుస్తారేగాని వెంబడి తోడ్పడక అల్పాలు అవిశేషములవల్ల, నిరాధార వార్తలవల్ల వారాంతంలో కొన్ని మాటపట్టింపులు వచ్చేటట్లున్నవి, ప్రయాణప్రయాణాలు ఈ వారంలో లాభకరంగానే వుంటవి. 24,25లలో దూర ప్రయాణాలు కలహాలు.

మీనం :-
పూర్వాభాద్ర 4, పా, ఉత్తరాభాద్ర రేవతి,

మీ ఆలోచనలు ఒకనిర్ణయ ప్రకారం జరుగక పోవటంవల్ల ఏపని సకాలంలో జరగదు. గృహమందు ఆశాంతికరమగు పరిస్థితు ఏర్పడటం మూలకంగా కంటిముందర లాభం కలిగే అవకాశాలు కనిపిస్తున్నా మీకుఫలితం చేతికి చిక్కకపోతుంది- వంచకులు మీకు ఉద్దేశం కలిగించే సలహాలను చెప్పుతారుగాని సాహసించి కలహాలకు పోకపటం మంచిది గాదు. సౌఖ్యమైనంతవరకు ఖర్చులను తగ్గించుకొనే ప్రయత్నాలను చేయండి. వ్యవహారాలకు ప్రస్తుతం అనుకూలించే సూచనలు లేవు. స్త్రీసంబంధమైన వ్యాపారాలు ఈవారం మందంగానే వుంటవి.

నిజాంస్టేటు రైల్వే స్టోర్సుశాఖ
టెండర్ ద్వారా
అమ్మకము
మెట్టుగూడా జనరల్‌స్టోర్సు డిపోలో నున్న 100 నూరు టన్నుల ఇత్తడి మరియు వైట్ మెటల్ బోరింగ్‌లు కొనుటకు సీలుచేయబడిన టెండర్లు కావలెను. టెండరు రేటు దాఖలు చేయునపుడు కల్దారు రూ. 5,000/- ధరావతు చెల్లించవలసి యుండును-
స్వయంగా గాని మనియార్డర్ ద్వారా గాని కలార్ రూ. 5/- చెల్లించి కాంట్రాక్టు షరతులు పూర్తిగా తెలియజేయు టెండరు ఫారము దిగువ సంతకం చేసినవారి ఆఫీసునుండి బడయవచ్చును. టెండరు చేయు ఆఖరు తేదీ 24-11-1950.
పి. ఎస్. తలాతి
సికింద్రాబాదు స్టోర్సు కంట్రోలర్
11-11-1956.

తగ్గింపు రేట్లపై ప్రత్యేక ఉదయపు ఆటలు
0 4-6; 0-8-0; 0 12-0; 1-2-0
ఉదయం 10-30 కు
శుక్ర, శని, ఆదివారాలలో
శ్రీ రాజరాజేశ్వరి పిక్చర్స్ వారి
తల్లి ప్రేమ
[తెలుగు]
—: తారలు :—
కన్నాంబ, సి. ఎస్. ఆర్, ముష్యేంద్రమణి మొ॥
జి యూ టాకీస్
నాంపల్లి — హైద్రాబాదు

మీ బిడ్డకు సంపూర్ణ రక్షణ గల్గించండి!



స్వల్పముగ కనుపించే వ్యాధులను గురించి సుతువుగా యివ్వబడే సమాధానాలలో తృప్తి పడవద్దు. అవి తిరుగ బెట్టునేమో, అట్లయిన కారణమేమిటో గమనించండి. ఆ కొద్ది, అస్పష్టమైన వ్యాధి చిహ్నములే లివర్ వ్యాధి రూపమై ఉండవచ్చును. అలక్ష్యించినచో, లివర్‌వ్యాధి ముదిరి, నెలల పర్యంతం బాధ, దురవస్థకు కారణ మవును.

బిడ్డను తిరిగి సహజారోగ్యమునకు కొనితెచ్చుటకు సక్రమ వైద్యచికిత్స యొక్కటే మార్గము.

ముఖ్యముగా ఈ వ్యాధిని కుదుర్చుటలో సుమారు 40 ఏండ్లగా పొందిన అనుభవ ఫలితంగా, జమ్మీవారు క్రమమైన చికిత్సా పద్ధతిని ఏర్పరిచేరు. తలిదండ్రులు, వైద్యులు సహితం, జమ్మీవారి వైద్య శాలల్లో పొందుపడే యీ దీర్ఘ, అనుభవ విషయములను వినియోగించుకొనవచ్చును. జమ్మీవారి వైద్యులు యితర పట్టణాలకు కూడా విజయము చేయుచుందురు.

క్రింది గుణములకు కారణాలు మీకు తెలియక పోతే.....

పిల్లల లివర్ అవస్థ
రెండేండ్ల లోపు ప్రాయంగల పిల్లలలో లివర్ వ్యాధి మిక్కిలిసామాన్యము. మీ బిడ్డ సంపూర్ణారోగ్యవంతంగా కన్పడుతున్నా, అనుభవ పూరితమైన వైద్యుని సహాయమువలన, యీ వ్యాధి ప్రారంభ సూచనలు తెలియగలవు. ఈ ప్రారంభ కాలంలోనే నియమంగా పరీక్షచేయించండి. జమ్మీవారి లివర్ క్యూర్ త్వరగా వాడిన ఎడల, లివర్‌కు రక్షణ నిచ్చును.

చిరచిర లాడుట - సోమరితనము - స్వల్పజ్వరము, ఆహారమందయిష్టత - మలబద్ధకము లేక అతి విరేచనములు - కడుపుపై ఉబ్బరము లేక కాకబరువు తగ్గి పోవుట.

డాక్టరు సలహా పొందుడు

జమ్మీవారి
లివర్‌క్యూర్
లివర్, స్ప్లీను వ్యాధుల నివారణకు విరోచనకుకూడా సహాయపడును
అన్ని మందుల షాపుల్లో దొరకును.

గాంధీనగర్, విజయవాడ
రాజాబజార్ విజయనగరము
ఇతరవైద్యశాలలు:— బొంబాయి నాగపూరు • లక్నో • కలకత్తా తిరిచినాపల్లి • కుంబకోణము బెంగుళూరు.

జమ్మీ వెంకటరమణయ్య అండ్ సన్సు
2, బ్రాడీస్ రోడ్, పైలాపూరు, మదరాసు.

SISTA'S-1-253-Telugu.

హైదరాబాదులో ఖుఫియా పోలీసుల కార్గుజారీ దొంగ బద్మాషుల గిరఫ్తారీ

ఖుఫియా పోలీసులు చాల ప్రయత్నము చేసి, జిందా తిలస్మాత్ డబ్బాలను, లేబిల్సు, కాగితాలను దొంగతనముగా అచ్చు వేయుచుండగా చాలా మందిని పట్టుకొన్నారు. వర్తకులు ఎల్లప్పుడు జిందాతిలస్మాత్ లారీ నుండి మాలును కొనుడు. లేక ఆర్డరు ఇచ్చి కార్ఖానా నుండి తీసికొందురు. ఎవరైనా దొంగతనముగా జిందా తిలస్మాత్‌ను వర్తకునికి ఇచ్చినట్లు అయితే, వర్తకునికి అనుమానం కలుగుతుంది. దొంగతనంగా దీన్ని కొన్న పెద్దవ్యాపారులు, కొంచెము లాభపు ఉద్దేశంతో, తాలూకాల లోని, గ్రామముల లోని వారికి ఇచ్చినారని తెలిసి మాకు చాల విచారం కలుగుచున్నది. ఇది మందు బీదజనుల పాలిటి సంజీవి. బీద వారు, బీద పిల్లలు జిందా తిలస్మాత్‌ను ఉపయోగిస్తారు. బీదపిల్లల ప్రాణాలను సహితము ఈ దొంగలు పర్వాచేయలేదు. చివరకు ప్రకృతియే ఈ బీదల ప్రాణాలను కాపాడింది. ఖుఫియా పోలీసులకు దీని విషయం తెలిసింది. వారు దొంగతనంగా దీనిని చేయువారిని, ఇచ్చేవారిని, అమ్మువారిని, సికింద్రాబాదు: జనగాం, వరంగల్లులో పట్టుకొన్నారు. చాలా మాలు దొరికింది. దీనిని చిల్లర వర్తకులు పెద్ద వర్తకులు మీది నమ్మకంతో సికింద్రాబాదు, వరంగల్లులో కొన్నారు. జిందాతిలస్మాత్ సీసాను తెరచిచూడండి. మందును చేతిమీద బాగా రుద్దండి. దాని నుండి నూనెవాసన వస్తుంది. అయితే తెలిసికోండి అది నకలీ అని, ఈ మందును ఎక్కడినుండి తీసుకొన్నారో, అచ్చటికి వాపసు చేయండి. వాపసు తీసికొనుటకు ఇన్కారుచేసినచో, పోలీసుకు ఇత్తిలా యియ్యండి. ఎందుకనగా ఏ బీద పిల్లవాని ప్రాణమైనా పోయిందంటే, చిన్న వర్తకులు అపాయంలోకి వస్తారు. ఎచ్చటెచ్చట నకలీ మాలు ఉన్నదో దానిని పోలీసు వారు వశపరుచుకొంటున్నారు.

హకీం మహమ్మద్ మొయ్యుద్దీన్.
మాలిక్ ఖర్కానా, జిందాతిలస్మాత్,
హైద్రాబాదు-ద.

సెలెక్టు టాకీస్‌లో
బొంబాయి టాకీస్ వారి ప్రఖ్యాత చిత్రము
'చోటీ బహూ'
19 నవంబర్ ఉదయము 11 గంటలకు
రాష్ట్రీయహిందీ వాచనాలయము పక్షము నుండి ప్రదర్శింపబడును.

నేటిరాత్రి నేటిరాత్రి

ఈ మహోత్తమ చిత్రం కోరకేమీరు

ఎంతోకాలంనుండి వేచిఉన్నారు!

భూమారెడ్డి ప్రొడక్షన్స్ వారి

"మందీర్"

నిర్మాణం:- శాంతాఆప్టే, పాలుమోదక్, జయమాలా, సాల్వి,

లతామంగేష్కర్

డైరక్టర్: కీ. శే. మిస్టర్ వినాయక్

ప్రతిచోట మన్ననపొందిన చిత్రం!

జీవితానికి ప్రతిబింబంగా నిల్చిన కథ!!

మీ కుటుంబమంతా ఆనందించగల ఫిల్మ్!!!

ఇంతవరకూ యిటువంటి చిత్రాన్ని మీరు చూసియుండరు...

సకుటుంబంగా యీవేళేవచ్చి చూడండి

శ్రీమరట్టీ ప్రొడక్షన్

చిత్ర

మందిర్

దిదర్శకత్వం — వినాయక్.

దినకర్ పాటిల్.

రాహత్‌మహల్ టాకీస్

ఈరోజు మూడాటలు:- 3-30, 6-30, 9-30

కర్ణాటక ఫిల్మ్స్ వారి విడుదల

గ్రామ వార్తలు

వరంగల్‌లో గుండాల చర్యలు

9మంది దుండగులు కాల్చి చంపబడ్డారు

వరంగల్:- నవంబర్ 18

అక్టోబరు 14వ తారీఖులో ఆకిరయేవారంలో దుండగుల ముఠాను, పోల్వంచ, ఇల్లెందు తాలూకాలలో అనేక ప్రదేశాలలో దాడి చేసినారు. అయితే పోలీసుల ఎదురు సంఘర్షణలో దెబ్బతిన్నారు.

తాళం ముసలయ్య అనే సామాంతరము కల కాయినపల్లి నివాసి సట్టా అనే దుండగుడు అక్టోబరు 8వ తారీఖున ఒక దుండగుల జట్టులో చేరి ఒకగ్రామంపై దాడిజరిగినప్పుడు కాల్చి చంపబడ్డాడు. ఆవాడే మహబూబాబాదులో ఆకాపిచిల్లి అడవులలో పోలీసులకు దుండగులకు జరిగిన మరొక సంఘర్షణలో కంపల్లి కొండా వీరడు, విద్యాధరశింలు కాల్చి చంపబడి వారిమండి ఒక ఎస్. బి. యం. ల్. తుపాకి పట్టుకోబడ్డది. అక్టోబరు 13 తారీఖున ములుగు తాలూకా నాళ్ళాపురం దగ్గరి ఆడవిలో పోలీసులతో గూండాలు జరిపిన సంఘర్షణలో 13 గురు గుండాలు కాల్చి చంపబడి నాల్గు ఎం. ఎల్. తుపాకీలు పట్టుకోబడినవి.

ఇదిగాక గూడూరుదగ్గర అడవినుండి 50 మోటారులను తోలుకొనిపోయిన ఇద్దరు గుండాలు అధికారులచేత అరెస్టు చేయబడ్డారు.

కల్లూరులో ఒక బావినుండి రెండు డి.బి.ఎల్ తుపాకులు బయటకు తీయబడినవి. అవి సంఘ విద్రోహులచే బావిలో దాచబడ్డవని అనుమానింపబడినది.

నెహ్రూ 61వ జన్మ దినోత్సవము

కాకినాడ:- 17-11-50

నెహ్రూ 61వ జన్మ దినోత్సవ సందర్భమున శ్రీ స్వామి రామానంద తీర్థులవారు 14వ తేదిని ప్రాతఃకాలము 9-30 గం. లకు కాకినాడ కార్యాలయ భవనమునకు విచ్చేసిరి. వారిచే స్వాతంత్ర్య జ్ఞాపకార్థము రెపరెపలాడిన జండా వందనము జరుపబడినది. జండా వందనము జరుపగా శ్రీ కె. రాజేశ్వరబాబు, వార్డు కాంగ్రెసు కమిటీ, ప్రసిడెంటు శ్రీ స్వామిజీని ప్రజలకు పరిచయము చేసిరి.

స్వామిజీ జవహర్‌లాల్ నెహ్రూ జీవితమునుగూర్చి సంగ్రహముగా ప్రజలకు బోధించిరి. తదనంతరం సభ 'జనగణమన' పూర్వకముగా 10-30 గంటలకు ముగిసినది.

బాజేపల్లి విద్యార్థి సంఘము

బాజేపల్లి, 18-11-50

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎ. వి. రామచంద్రరావుగారు బాజేపల్లిలో 6వ తారీఖున విద్యార్థి సంఘ ప్రారంభోత్సవము జరిపిరి. 7వ తారీఖున 'పేరెంట్స్‌డే' జరిపిరి. 8వ తారీఖున స్థానిక బాల భటులను తనిఖీ చేసిరి.

15వ నవంబర్ నాటికి సుహబూబునగర్ అస్సాము సహాయనిధి మొత్తము రు 2551 జిల్లా కలెక్టరుగారిచే వసూలు చేయబడినది.

ఎర్రుపాలెంలో కార్మిక మంత్రి

13-11-50 సాయంత్రం 7 గంటలకు ఎర్రుపాలెం కాంగ్రెసు సమితిఆధ్వర్యమున గొప్ప బహిరంగ సభ జరిగినది. సభకు సుమారు ఆయిదువేల ప్రజలు వచ్చిరి. మధిర తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు అయినచెరుకుపల్లి హనుమయ్య చౌదరిగారు సభకు అధ్యక్షతవహించిరి. సభలో మంత్రిగారికి ఎర్రుపాలెం కాంగ్రెసు సమితివారు, రేనిడిచర్ల ఆంధ్రభాషా నిలయంవారు, పశ్చిమ పత్రికలు సమర్పించిరి.

మంత్రిగారు తమ ఉపన్యాసములో శ్రోతలను ఉద్బోధించి, తెలుగుజాతిఐక్యత సదిప్రవాహం లాంటిది. యీ ఉద్రేకమును సరియైన మార్గమున తీసుకొని వెళ్ళవలసిన బాధ్యత నాయకులమీద ఆధారపడి వున్నదనియు, మనలో అనైక్యత మూలంగా ఆంధ్రుల గౌరవ ప్రతిష్ఠలు మంటగలసి పోవుచున్నవని, యీనాడు ప్రజలకు లేనిపోని భ్రమలు కలిగించి తప్పుదారిన నడిపించుచున్నారు అని అన్నారు.

తిరువూరి 14వ తేది వుదయం గ్రామము హరిజన వాడను సందర్శించి వారి కష్ట సుఖములను పరిష్కరించుటకు హామీ యిచ్చిరి

కమ్యూనిస్టు దౌర్జన్యాలు

నర్సంపేట 18-11-50

పాఖాల, ములుగులలోని అడివిప్రాంతాలలో పోలీసుకంట్రోలు పెట్టి కోయలను అదుపులోకి తెస్తు కమ్యూనిస్టు స్థావరాలపై దాడులు జరుపుచున్నందున దుండగులు ముల్లుతాలూకా పరిహద్దు, మరియు పాఖాల తాలూకా దుగ్గండిపట్టెలో సెలరోజులనుండి బలపడి మొదలు పల్లబల్లి గ్రామ చావడి కాలబెట్టిరి. ది. 7-11-50 తేదీన ముస్కు పల్లా రెడ్డిగారి యింటిపై దాడిచేసి రేడియో, తీసికొని పోయిరి. ముగ్గురు షికారుగా జవానులు అపహరింపబడిరి. ది. 8-11-50 తేది రాత్రి మహబూబురెడ్డిగారి అవుసు తోలుకొని పోయిరి. ది. 14-11-50 రాత్రి తాలూకా కేంద్రమునకు 2 నర మైళ్ళదూరంలోని మహేశ్వర గ్రామ యిజారాదారు ఫణికుండటంగారి యింటిపై దాడిజరిపి వారి హత్యజేసి మనుష్యుణ్ణి తుపాకితో కాల్చిరి. గుండెబెబ్బ తగిలి అపాయస్థితిలోవున్నవారు వర్సంపేట వైద్యశాలకు తీసికొని రాబడిరి. దుగ్గండి గ్రామాలలో పరిస్థితులు చెడుచున్నవని పెలరోజులనుండి తాలూకా కాంగ్రెస్ కార్యకర్తలు ఇతర ముఖ్యులు అధికారులకు తెల్పియున్నను తగు చర్య తీసుకొనకపోవడం తాలూకాలో తగినంతపోలీసు బలగమున్నను అధికారులు చేయక పోవడం ఏమ్పాట్లు బాగుగా లేవని ప్రభుత్వంవారిలో మనవి. (స్వ. వి)

మధిరలో కార్మిక శాఖ మంత్రి

మధిర 18-11-50

హైదరాబాదు ప్రభుత్వ కార్మికమంత్రి గౌ॥ శ్రీ వి. వి.: శనివారము ఇక్కడికి పట్టిన సందర్భంలో మధిర తాలూకా స్వరాజ్యకూలీ కాంగ్రెస్ వారు ఏర్పాటుచేసిన బహిరంగసభకు సుమారు 3000 మంది ప్రజలు విచ్చేసిరి. ఆ సభకు శ్రీయుత రంగాయపాటి శ్రీనివాసరావుగారు అధ్యక్షత వహించిరి. తదుపరి మంత్రిగారికి శ్రీ రంగారావుగారు స్వాగత పత్రాన్ని సమర్పించగా కొన్నారు. మంత్రి గారు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులవారు కొమ్మనంటి సత్యనారాయణరావుగారు పరిచయము చేసిరి. తరువాత స్వరాజ్యకూలి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మోతి పట్టిగాండి రామారావుగారు హరిజనులు ఎదుర్కొంటున్న విత్తలంగా ఉపన్యసించగా యీనాడు మంత్రులకు పనులు మేత వివరములు మరియు మున్సిపాల్టీ రేషన్ షాపులలో వారికి జరుగుచున్న అన్యాయములను గురించి మెమొరాండమును సమర్పించుకొనిరి. తదుపరి మంత్రిగారు కూలీ బాధ్యత, వారి సాధకబాధకాలను గురించి సవిస్తరంగా ఉపన్యసించి తమకు విన్న సమస్యలను సాధ్యమయినంత తొందరలో పరిష్కరించుదునని సెలవిచ్చిరి. తదుపరి రామకోటేశ్వరరావు గారి కృతజ్ఞతా వందనములతో సభ జయప్రదముగా ముగిసెను.

వరంగల్ హమాలీబండ్ల కార్మిక యూనియన్ ఎన్నికలు

వరంగల్ 18-11-50

ది 11-11-50 ఆదివారంనాడు, బండ్ల కార్మికులు మార్కెట్ గ్రౌండులో సమావేశమై ఎన్నికల ఆఫీసరుగా, శ్రీయుతయి. మదుసూదన్ రావుగారిని మందు ఎన్నుకొనిరి. ఎన్నికల ఆఫీసరుగారు ఎన్నికల పద్ధతి బోధించిరి. సభ్యులందరు యీ క్రింది వారిని ఎన్నుకొనిరి.

అధ్యక్షులు ఎ. సత్యనారాయణగారు ఉపాధ్యక్షులు రజబెలీ, పి. కార్యదర్శి. యం, యాదగిరి. సహ కార్యదర్శి కాకుకూరి కనకయ్య, కోశాధ్యక్షులు బోడకుంట్ల అతులయ్య.

ప్రముఖ కమ్యూనిస్టు అరెస్టు

మానకొండూరు, 19-11-50

నల్లు నర్సింలు కమ్యూనిస్టుదళంకు చెందిన సత్తారావన్నగూడెం తిన పెమూర్తు ని బరారీలోవుంటూ కొత్తగూడెం కల్పఆడ్డిలో వుండగా శ్రీయుత శ్రీనివాసరావు డి. జైయస్. పి గారి ఆనవతితో శ్రీయుత నారాయణరెడ్డి పోలీసు సబుఇన్స్పెక్టరుగారు మరియు సి. ఆర్. పి. రెడ్డిగార్లు కల్పఆడ్డిపైన దాడిచేసి అరెస్టు చేసినారు.

సినిమా కబుర్లు

హైదరాబాదు

నవంబరు 20, సోమవారము

7-0 తెలుగున వార్తలు 7-15 డి. రత్నమాచారి 7-45 భజనావళి: కె వరలక్ష్మి ఎమ్. వెంకటరాజు యం. కృష్ణమూర్తి డి. రత్నమాచారి 8-0 ఆంగ్లమున వార్తలు 8-5 హిందీ పాఠము 8-30 ఖ్యాల్ ఆసాదేరి: అబ్దుల్ వహీద్‌ఖాన్ 8-50 భజన్: రాజమణి 9-0 ఉర్దూలో వార్తలు 12-30 వాద్య సంగీతము 12-50 మహారాష్ట్రమున వార్తలు 1-0 మహిళా సమాజం మహారాణి విల్లాగారి కరవళి: పి. భావనారాయణరావు సంఘసేవ: గ్రామోద్ధరణ ప్రసంగము 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 వాద్యసంగీతము 2-15 తెలుగున వార్తలు 5-30 కన్నడమున కార్యక్రమము 6-0 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు 6-20 తుమ్రీ: అబ్దుల్వహీద్‌ఖాన్ 6-30 గీత్: రాజమణి 6-45 గ్రామఫోను యెంతో తియపతి సంగీత రూపకం 7-0 తెలుగు వార్తలు 7-15 గ్రామఫోను సీతాకల్యాణము హరికథా కాలక్షేపము జి. అప్పలాచారి విశేషాలు వాతావరణము 7-45 కన్నడమున వార్తలు 8-0 ఉర్దూలో వార్తలు 8-15 జనస్వాస్థ్య: ప్లేగ్ కి రోగ్కమ్ ఉర్దూలో డాక్టర్ గారి ప్రసంగము 8-30 కె. వరలక్ష్మి 9-0 ఆంగ్లమున వార్తలు 9-15 హిందీలో వార్తలు 9-30 ఆర్కెస్ట్రా పసంద్ రికార్డులు 10-15 ప్రసార సమాప్తి

నవంబరు 21, మంగళవారం

7-0 తెలుగున వార్తలు 7-15 పట్టు సుందరం 7-30 మృదంగం: నిలయ విద్వాంసుడు 7-40 పట్టు సుందరం 8-0 ఆంగ్లమున వార్తలు 8-15 సితార్: అబ్దుల్ హలీమ్ జఫర్‌ఖాన్ 8-35 కృష్ణ ఉద్యావర్కార్ 9-0 ఉర్దూలో వార్తలు 12-30 రికార్డులు 12-50 మహారాష్ట్రమున వార్తలు 1-0 కేరళ బాయి, రసూల్‌బాయి, రికార్డులు 1-10 కేరళ బాయి రికార్డులు 1-20 ఆంగ్లమున వార్తలు 1-40 వీణ రికార్డులు 1-50 తెలుగున వార్తలు 5-30 మహారాష్ట్రమున కార్యక్రమము 6-0 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు 6-20 కృష్ణ ఉద్యావర్కార్ 6-15 గ్రామఫోను రికార్డు: జ. రామారావు 7-0 తెలుగున వార్తలు 7-15 గ్రామఫోను ప్రసంగ భాగోళస్థితి: ఆదర్శ వివిధ గమ్ వద్యాలలో విశేషాలు మార్కెట్ వార్తలు ఆదివారం 7-45 కన్నడమున వార్తలు 8-0 ఉర్దూలో వార్తలు 8-15 పెళ్ళి ప్రయత్నం జాటిక రచన: బి. కె. రావు 9-0 ఆంగ్లమున వార్తలు 9-15 హిందీలో వార్తలు 9-30 సంగీత్ సధా కృష్ణ ఉద్యావర్కార్ అబ్దుల్ హలీమ్ జఫర్‌ఖాన్ 10-15 ప్రసార సమాప్తి

సంయుక్త భారతంలో ఉర్దూపుస్తకము నిషేధించబడింది

లాహోర్ ఎల్చాల్ రోడ్డు మహమ్మద్ నగర్, దారూల్ బలాగ్‌చేత ప్రకటించబడి ఎం' అఫలమ్ చేత వ్రాయబడిన "కూన్-ఎ ముస్లిం" అనే పేరుగల ఒక ఉర్దూ పుస్తకములో కలవిమయము అపుస్తకము యొక్క ప్రకటన ఇండియన్ పీనల్ కోడు 153 ఎ సెక్షన్ ప్రకారము శిక్షార్హ కనుక ఉత్తర ప్రదేశ ప్రభుత్వం అపుస్తకాన్ని, దాని పునర్ముద్రణమును, దాని తర్జుమాలను, అపుస్తకం నుండి తీసుకోబడిన వివరాలను ప్రభుత్వ నిధి విద్రోహకరములని ప్రకటించింది.

బస్సు కండెక్టర్ మరణానికి సానుభూతి

హైదరాబాద్:- నవంబర్ 16

మహబూబ్‌నగర్, అమరాబాదు మార్గంలో యీనెల 7వ తారీఖున గుండాలు ఒక ఆర్. టి. డి. బస్సుపైన దాడిచేసి కాల్చి చంపబడిన ఆర్. టి. డి. బస్సు కండెక్టర్ శ్రీ నాగభూషణం మరణాన్ని గూర్చి జనరల్ మేనేజర్ తన విచారాన్ని విశేషముగా వెలిబుచ్చినారు. ఆతని కుటుంబాన్ని ఆతనిని పోషించే ఆప్తులెవరో నిమిత్తం ఒక ప్రత్యేక బస్సులో హైదరాబాద్ క్వార్టర్సుకు తీసుకొని రావడానికి ఏర్పాట్లు చేయబడినవి. ఆతని శవం వెంటఆర్. టి. డి. అధికారులు ఉద్యోగులతో సహా వారాసి ప్రజలు ఆ ఉత్సవములో పాల్గొన్నారు. యువకుడు, జనాదరణుడైన యీ ఉద్యోగి దుర్మరణానికి హృదయపూర్వకముగా సానుభూతి తెలియజేస్తున్నాము.

సర్ శ్రీరాం, ఢిల్లీ విఖ్యాత పరిశ్రమికుల

అభిప్రాయము

"పరిభుత్వము వారు, పట్టాదారుల ప్రయోజనములను రక్షించు ఉద్దేశముతో చేయదలచిన శాసనముల సందర్భమున, ఈకంపెని, ఒక విషయమున కాదు, ఎన్నియో విషయములలో అనుకున్న దానికంటె ఎక్కువ అభివృద్ధి. ఈ కంపెనీ మేనేజింగు ఏజంట్లు లేరు. నేటికి కూడ, వీరు వెచ్చించిన మూలధనము ఎక్కువ ప్రభుత్వపు సెక్యురిటీల రూపమునే యున్నది. అనగా, ఈ కంపెని నిర్వాహకులు, సుస్థిరమైన లాభము పొందవచ్చునను తలంపుతో కాని లేకపోయినది వారికి స్వప్రయోజనములుగల కంపెనీలో వెచ్చించుటకు గాని కంపెనీలేక పట్టాదారుల ధనమును వాడుకొనవన్న మాట.

వెస్టర్న్ ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ కం. లిమిటెడ్.

సతారా సిటి

బ్రాంచి.—సెంట్రల్ బ్యాంకు బిల్డింగు

షాహిరాహె ఉస్మాని

హైదరాబాదు. డ.

A A

ఆశ్చర్యముతో చూడండి

అవును రష్యానివాసి మిస్టర్ ఛిస్టిలిన్ తనకంతానికి ప్రమాదం కల్పించుకొని రింగ్‌లో ప్రవేశిస్తున్నాడు. చూడండి, అతను వాడి మొలలు గలబల్లపై పడుకున్నాడు. అబ్బో! 30 మంది 2000 శేర్ల బరువుగల బండను తెస్తున్నారే! వారుదానిని ఛిస్టిలిన్ కొమ్ముపై యెత్తుచున్నారు నాకళ్ళు మూతలు పడుచున్నవి. అరుగో, అనేక మందిబలాఢ్యులు బండను నుత్తెలశోకొట్టుచున్నారు. పాపము ఛిస్టిలిన్ పని అయిపోయినది. అయ్యో రమ్యాగతియే మి?

ఆశ్చర్యము! అతనులేస్తున్నాడు. వెన్నుపై రంధ్రములుపడినవే అతనియెముకలు ఉక్కువా?

మీరు నమ్మకపోతే వచ్చిచూడండి

గ్రేట్ రేమన్ సర్కస్

ప్రతిదినం రెండుప్రదర్శనలు,

శని ఆదివారాలలో పగలు 3 గంటలకు మ్యాట్నీలు

EDIN

రమ్యమయిన 2వ వారం

శ్రీ కృష్ణా టాకీసు ... ... సూర్యాపేటలో

బి. వి. సుబ్బారావు అండ్ శోభనాచల వారి

పల్లెటూరి పిల్ల (తెలుగు)

తారలు ...

అంజలి ... నాగేశ్వరరావు ... కనకం ... ఎస్. టి. రామారావు

మరియు లప్పం ... టప్పం

చూచి ఆనందించండి

పూర్ణా రిలీజు

పండిత డి. గోపాలాచార్యులవారి

జీవామృతం

స్వర్ణోత్సవము 1898 1948



ఆరోగ్యానికి బలానికి

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్, మదరాసు 17.

సోద సోదరుల పవిత్ర ప్రేమగాథ ఇది ఒక అపూర్వ చిత్రము - ఇదివరకెప్పుడూ ఇటువంటివి సమర్పింపబడలేదు

ప్రకాశ్ పిక్చర్సు వారి సగర్వంగా చెప్పుకోనదగిన అమోఘమైన చిత్రము

నటీనటులు:- కామినీకౌశల్, కరన్‌దివాన్, గోప్-యశోధరా కట్జూ, మొదలగువారు

రాఖీ

గ్రాండు ప్రారంభము:- 23 నవంబరు 1950

విషాత్ మరియు జియా టాకీసులలో

Universel

గోలకొండ గ్రంథాలయము

(1) ఆంధ్ర రచయితలు

(ప్రథమ భాగము)

రచయిత- శ్రీ మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి గారు

ప్రకాశకులు. అద్దేపల్లి అండుగో పరిపత్తి వర్క్ ప్రెస్ రాజమహేంద్రవరము.

వెల 6-0-0 (పోస్టేజి వ్రత్యేకము)

స్లేజు కాగితముమీద క్యాలిగ్రాఫిలో బైండుతో చక్కగా ముద్రింపబడిన అయిదువందల ఆరు పుటలుగల గ్రంథమిది.

శ్రీ మధునాపంతుల సత్యనారాయణ గారు ఆంధ్ర పాఠకలోకమునకు సుపరిచితులైన పారమ్పర్య విమర్శకులు. తెలుగు భాషలో గ్రంథ విమర్శనము చక్కగా చేయగల కొద్ది మందిలో శ్రీ మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి గారికి ప్రత్యేక స్థానము కలదు. "భారతి" "శోభ" మొదలైన పత్రికలలో వారి పారమ్పర్య విమర్శనా ప్రకటితములైనవి. తమ మన ఆంధ్రదేశమునందు ప్రత్యేకమైన శైలిలోనిగల వచన రచయితలలో శ్రీ శాస్త్రిగారికి విశిష్టమైన స్థానము కలదు. ఇట్టి వారు రచించిన గ్రంథముయొక్క పాండిత్యమును గూర్చి వేరుగా చెప్పవలసిన అవసరము లేదు.

ఈ గ్రంథములో 18-01-1910 మధ్య గల ఒక శతాబ్దకాలమున జన్మ తిథులు గలిగిన నూరుగురు రచయితలను గూర్చిన సమీక్షలు గలవు. ఈ సమీక్షలలో ఆయా రచయితల శీలచిత్రణము, వారి రచనల విశిష్టత, వారి కవితానమిక చక్కని శైలిలో వ్యక్తీకరింపబడినవి.

ఇప్పటివరకును తెలుగు భాషలో గల సరియైనకవుల చరిత్ర పీఠికలిం కము గాని రచించిన దొక్కటే. దానికిరువాత ఒకటిరెండు కవుల చరిత్రలు రచింపబడినప్పటికిని, అవి ముఖ్యముగా పీఠికలింకముగారి గ్రంథమునకు అనుకరణము లే. పీఠికలింకముగారి గ్రంథము పూర్వకవులకు సంబంధించినది. శ్రీ మధునాపంతుల వారి గ్రంథము వీరికి లింకముగాని గ్రంథముయొక్క పదవ భాగముగా పాఠకులకు చక్కగా ఉపయోగించుచున్నది.

కవి శతాబ్దమునందలి రచయితలలో నూరుగురిని ప్రత్యేకించుట మిక్కిలి కష్టమైనపని: అందులో ముఖ్యమైనవారు కొందరు రాకపోవుటకూడ జరుగకపోదు. గ్రంథకర్తగారే యీవిషయమును తమ ఉపోద్ఘాతములో పేర్కొని ఇందు ప్రస్తావించని రచయితలగూర్చి తెలిపియున్నారు. ఇది గ్రంథముయొక్క పరిధిని భారము తూచ్రమే. అందువేత ఇందులో పేర్కొనని రచయితలగూర్చి రాబోవు భాగములో శ్రీ శాస్త్రి గారు వివరించగలరని ఆశించవచ్చును. ఈ గ్రంథములో తెలంగాణమునుండి, శ్రీ నూడిపాటి హనుమంతరావు, శ్రీనూరవరము ప్రతాపరెడ్డిగార్లను గూర్చిన సమీక్షలు కలవు.

ఈ గ్రంథమును గూర్చి అభిప్రాయము నిచ్చుచు, కీ. శే. శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారు "శ్రీ సత్యనారాయణ శాస్త్రి గారి గ్రంథనిర్మాణము ఆయా గ్రంథకర్తల జీవితములు గ్రంథములు తెలుపు, మచ్చు సత్యములు సమతీతనగాక ధ్వనిప్రాయమై, చక్కని కవితా విమర్శనములో వక్రోక్తి చమత్కృతితో, రసవత్కావ్యమువలె గంభీరార్థమై మనోజ్ఞమైయున్నది. కొందరు కవులనుగూర్చి వీరు తెలిపిన ప్రశంసావాక్యములు పలుకుబళ్ళు, భాషలో వాడుకొనదగియున్నవి- అని తెలిపిన మాటలలో మేము పూర్తిగా యేకీభవించుచున్నాము. ఆంధ్ర భాషలోని విమర్శనాత్మకమునకు యీగ్రంథము మేలి భూషణమనుటకు కిట్టి సందేహము లేదు-

ఆంధ్ర పారమ్పర్య పిపాసువులందరు అవశ్యము పఠించదగినది గ్రంథము. అధునాంధ్ర వాఙ్మయ విద్యార్థులకు యీ గ్రంథము అత్యంత సహాయకారి.

(2) ఆతడు - ఆమె

కవయిత- శ్రీ పుప్పల లక్ష్మణరావు గారు

ప్రకాశకులు- కొమర్రాజు వినాయక రావుగారు

రామచంద్రరావుపోడ్డు

విజయవాడ

వెల రూ 3-0.0

తెలుగు భాషలో పదలూరచవకు పుణ్యకులు వేసుకుని నాలుగైదు దశాబ్దములు కాదచ్చుచున్నప్పటికిని తగినంతమంది పదలూరచయితలు ఉద్భవించలేదని చెప్పిన అతిశయోక్తి కాజాలదు. మన భాషలోని ఉత్తమ పదలల సంఖ్యగూడ మిక్కిలి తక్కువయే యని చెప్పవచ్చును.

"ఆతడు-ఆమె" అను నీపదలు మన భాషలోని కొద్ది మంది పదలలో చెప్పదగినదిగా నున్నది- విద్యాధికులైన భార్యాభర్తల దాంపత్య జీవితము యీపదలకు ఇతివృత్తముగా నున్నది. భార్యాభర్తలు తమ దినచర్యలలో వ్రాసుకొనిన విశేషాల రూపమున యీ పదల వ్రాయబడినది. ఇదియొక క్రొత్తపద్ధతి. ఈ పద్ధతిద్వారా పదలను రచించుటలో శ్రీలక్ష్మణరావుగారు కృతార్థులైనారని చెప్పవచ్చును. శాంతమ్మ ఎం. ఎ. పరీక్షలో ఉత్తీర్ణురాలైన విదుషీమణి: శాస్త్రి బారిస్టర్. రిజిస్ట్రార్ ఆఫీసులో పెండ్లిచేసుకొనిన వారిద్దరి దాంపత్య జీవనమునందలి ఒడుదొడుకుల గ్రంథములో వివరింపబడినది-

సులభమైన వ్యావహారిక భాషలో యీ గ్రంథమువ్రాయబడినది-పాత్రపోషణయు గ్రంథకర్త చక్కని శైలి ప్రకటించినది. తెలుగు నవలాసాహిత్యమున యీ గ్రంథము ఒక ప్రత్యేక స్థానము ఆక్రమించుచున్నది.

(3) వయోజన విద్య

శ్రీ మందపర్తి ఉపేంద్రశర్మ గారు

హిందూ కాలేజి

గుంటూరు

వయోజనవిద్యయొక్క ఆవశ్యకతను గూర్చి వ్రాసిన గద్యవాటికమిది. శ్రీ ఉపేంద్రశర్మ గారు మన దేశములో వయోజన విద్యా వ్యాప్తికి కృషిజేయుచున్న వారిలో పేర్కొనదగినవారు. పల్లెటూరి ప్రజలుచే వయోజన విద్య యొక్క ఆవశ్యకతను గ్రహింపజేయు ఉద్దేశముతో యీ గ్రంథము వ్రాయబడినది. ఈ ఉద్దేశ సాధనలో గ్రంథకర్తగారు కృతార్థులైనారు.

మన దేశములో వయోజన విద్యావ్యాప్తి కొరకు కృషిజేయుచున్న సంస్థలు, యీ గ్రంథమును తగురీతిని ఆదరించి, ఇంకను ఇట్టి గ్రంథములు అనేకము రచించుటకు శ్రీశర్మ గారిని ప్రోత్సహించగలరని ఆశించుచున్నాము.

(4) కాపుబిడ్డ

(స్వకపోల కల్పిత సత్యకావ్యము)

గ్రంథకర్త గంగులశాయిరెడ్డిగారు ప్రకాశకులు . రాజశ్రీ సాహిత్య కళాపీఠము సికింద్రాబాదు

వెల 0-14-0

తెలంగాణములోని శ్రీగంగులశాయిరెడ్డిగారు సుపరిచితులు-వారు స్వయముగా రైతులు వారి కవిత్వమునూడ రైతు జీవనమునకే సంబంధించినది . ఈ గ్రంథములో రెడ్డిగారు మన పల్లెటూళ్ళ యందలి రైతుల జీవితము వివిధ ఋతువులలో యేయేవిధముగా నుండునో చక్కగా వర్ణించినారు.

ఈ గ్రంథము పూర్తిగా శ్రీపద్యములతో రచింపబడినది-రెడ్డిగారి కవిత్వము సులభమై మనోజ్ఞ సుందరమై యొప్పుచుండును.

ప్రకటన

ఇందుమూలమున సమస్త జనులకు తెలియచేయడమేమనగా నేను వావిలాల రామయ్య వ॥ లచ్చయ సాకిన్ మాసాయిపేట తా॥ మెదక్ గారినద్ద వారి స్వంతఇల్లు బంగ్లా బజారుది వారి ఇష్టపూర్వకముగా ఇచ్చుచున్నందున గిర్వీ పెట్టుకొనుచున్నాను. కావున ఎవరైన ఇదివరలో గిర్వీ పెట్టుకున్నను లేక ఎవరికైన ఇతర వీలాలేవు జరులు ఉన్నను నేటి తారీకుమొదలు వారము రోజులలో నా వద్దకువచ్చి తమ ఆటంకములు తెల్పగలరు గడువుదాటినట్టు ఎవరి అక్షేపణలు చెల్లనేరవని పత్రికా మూలమున తెల్పుచున్నాను.

ఇట్లు

ఎస్, బాలయ్య సాహు

ఫీల్ఖానా హైద్రాబాదు దక్కన్

తిరుపతి దేవస్థానం సంపదలు

తగువిధంగా రక్షింపబడుతాయని దేవస్థానం కమీషనర్ వివరణ

మద్రాసు, నవంబరు 16

తిరుమలదేవస్థానం కమీషనర్ శ్రీ సి. అప్పారావు, ఐ. ఎ. యస్. విలేఖరితో ప్రసంగిస్తూ దేవస్థానం సంపదకు పూర్తి రక్షణ కల్పించడానికి అవిధేయుండగుల బాధపడకుండా ఉంచడానికి తగువర్యలు తీసుకోబడుతున్నాయని తెలిపారు.

దీపావళినాడు కొంతమంది దుర్మార్గులు శ్రీ వెంకటేశ్వర ఓరియంటల్ కళాశాలలోని బాలాజీ చిత్రపటాలను తగులబెట్టిన ఫలితంగా యీ రక్షణ చర్యలు తీసుకోబడుతున్నాయి.

ఈ చిత్రపటాలకు నిప్పుపెట్టిన వారిపై తీవ్రచర్యలు తీసుకోబడుతాయని అటువంటి దుర్మార్గానికి పాల్పడినవారు వెంటనే క్రుంగి పోయాలని శ్రీ సి. అప్పారావుగారు తెలిపారు.

వ్యావసాయక ఇనుము సిమెంటు

పంపకపు కేంద్రము

హైదరాబాదు: నవంబరు 18

కరీంనగర్ జిల్లా పర్కాల తాలూకా పర్కాలలోని తాలూకా వ్యావసాయక సహకారసంఘం వ్యావసాయికఇనుము, సిమెంటు పంపకమునకు కేంద్రముగా ప్రకటించినారు.

అవును; ఇప్పుడు లోందరలోనే తెరమీదికి వచ్చుచున్నది.

ఉద్రేకముతో వేచియుండిన గాథ

బీదల పాట్లు

(విక్టరు హ్యూగోచే రచియింపబడి "లేమిజరబుల్సు" అనుదాని అనువాదము)

తారాగణము:-

నాగయ్య — లలిత — పద్మిని

ఒక్కే సమయంలో

చిత్రా టాకీస్ రహత్ మహల్

సికిందరాబాదు మరియు హైదరాబాదు

పరంగలు మరియు నిజామాబాదు

ఛమరియా వారి విడుదల

ప్రతి స్త్రీ ఒక పతివ్రతే!!!

ఆడది ... ఆడదేనా? కాదు .. అంత ... చూడాల అప్తబాంధవి

ప్రతిభా వారి పవిత్ర హృదయం

స్వప్నసుందరి (తెలుగు)

ప్రతిభ: జి. బలరామయ్య

సంగీతం: సుబ్బరామన్

విశిష్టత: స్టూడియో — వాహిని

—: నటకులు :—

అంజలి: నాగేశ్వరరావు: శివరావు: వరలక్ష్మి:

ముక్కామల: బాలసరస్వతి సీత: గాడేవల్లి:

మధురం, శృంగారం, సుందరివదనం, చూడాలి.

చూడలేక ... ఆగలేం ...

చల్ ... చల్ ... చల్ ... చల్ ...





ప్యారమౌంట్ సికిందరాబాద్ ★ సాగర్ హైదరాబాద్

ఈ వారంపూర్తిగా మూడాటలు:—2—45, 6—30, 10 గంటలు

ప్రతి శుక్ర, శని, ఆది, అమావాస్య పండుగ దినాలలో మాత్రమే మ్యాటినీలు-

బాల్కనీలకు ... మీ సీట్లు ... రిజర్వు చేసుకొనవచ్చును- అడ్వాన్సు బుకింగులు పై రెండు చోట్లలో —

కాంప్లిమెంటరీ - కన్సెషన్లు - చెల్లవు

రమ్యమైన రెండవవారం: చౌదరి వరంగలు

పూర్ణ రిలీజు

Edited Printed and Published, by, N. Narotham Reddy M. A. for rhe Golkonda Publications Ltd. Golkonda Press, Hyderabad Dn.